ప్రజాశక్తి

శనివారం 27 ఏప్రిల్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

పరిశీలన పూర్తి

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో శుక్రవారం నామినేషన్ల పరిశీలన పూర్తయింది. అభ్యర్థులు ఒకటికన్నా అధికంగా దాఖలు చేసిన నామినేషన్లను పరిగణలోకి తీసుకోలేదు. బిఫారాలు సమర్పించని, తక్కువ మంది ప్రతిపాదించిన, సంతకాలు చేయని నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలో మొత్తం 152 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. కృష్ణాజిల్లాలో 38, ఎన్‌టిఆర్ జిల్లాలో 114 నామినేషన్లను ఆమోదించలేదు. కృష్ణాజిల్లాలో మొత్తం 151 దాఖలుకాగా, 113 ఆమోదం పొందాయి. 38 ఆమోదానికి నోచలేదు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లాలో 264 దాఖలు కాగా, 150 నామినేషన్లను ఆమోదించగా, 114 తిరస్కరించారు. ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహారణకు అవకాశం కల్పించారు.

ఎన్‌టిఆర్‌లో 114, కృష్ణాలో 38 తిరస్కరణ

ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి, కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో శుక్రవారం నామినేషన్ల పరిశీలన జరిగింది. అభ్యర్థులు ఒకటికన్నా అధికంగా దాఖలు చేసిన నామినేషన్లను పరిగణలోకి తీసుకోలేదు. బిఫారాలు సమర్పించని, తక్కువ మంది ప్రతిపాదించిన, సంతకాలు చేయని నామినేషన్లను అధికారులు తిరస్కరించారు.

మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గంలో మూడు నామినేషన్లు, జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోకవర్గాల్లో 35 నామినేషన్లను తిరస్కరించారు. మచిలీపట్నం పార్లమెంట్‌కు 25 నామినేషన్లను, జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 88 నామినేషన్లను ఆమోదించారు. నియోజకవర్గాల వారీగా ఇలా గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గంలో 17 ఆమోదం పొందగా 9 తిరస్కరించారు. పెడనలో 10 ఆమోదం పొందాయి. 2 తిరస్కరణకు గురయ్యాయి. మచిలీపట్నంలో 14 ఆమోదం పొందగా, 3 తిరస్కరించారు. అవనిగడ్డలో 13 ఆమోదం పొందగా 3 తిరస్కరణకు గురయ్యాయి. పామర్రులో 8 ఆమోదం (మిగతా 6లో)

నియోజకవర్గంపేరు	మొత్తం	ఆమోదం	తిరస్కరణ
కృష్ణా జిల్లా			
మచిలీపట్నం పార్లమెంట్	28	25	3
గుడివాడ అసెంబ్లీ	26	17	9
పెడన	12	10	2
మచిలీపట్నం	17	14	3
అవనిగడ్డ	16	13	3
పామర్రు	11	08	3
పెనమలూరు	17	12	5
గన్నవరం	24	14	10
జిల్లాలో మొత్తం	151	113	38
ఎన్‌టిఆర్ జిల్లా			
విజయవాడ పార్లమెంట్	34	19	15
జగ్గయ్యపేట	33	24	9
తిరువూరు	28	13	15
మైలవరం	39	27	12
నందిగామ	17	11	6
విజయవాడ పశ్చిమ	38	17	21
విజయవాడ సెంట్రల్	48	22	26
విజయవాడ తూర్పు	27	17	10
జిల్లాలో మొత్తం	264	150	114

హామీలు ఏమయ్యాయి?

తిరువూరు న్యాయయాత్రలో ప్రశ్నించిన షర్మిల

ప్రజాశక్తి-తిరువూరు

ఐదేళ్ల క్రితం తిరువూరు వచ్చిన సిఎం జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి ఇచ్చిన హామీలను ఏఒక్కటీ నెరవేర్చలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. రాష్ట్రంలో చేపట్టిన న్యాయయాత్రలో భాగంగా శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు బోసుబొమ్మ సెంటర్‌లో గురువారం జరిగిన సభలో ఆమె మాట్లాడారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఇండియా వేదిక ఆధ్వర్యాన జరిగిన ఈసభలో షర్మిల మాట్లాడుతూ కనీసం పదేళ్లు ఎంఎల్‌ఎగా ఉన్న రక్షణనిధి ఏనాడైనా ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని సిఎంను అడిగారా అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్ ఉందని, కిడ్నీ వంటి వ్యాధులు గిరిజనులు బాధపడుతున్నారని, కానీ వీటికి వైసిపి ప్రభుత్వం పరిష్కారం చూపలేదన్నారు. రక్షిత మంచినీటి ప్రాజెక్టును ఏర్పాటు చేసి తాగునీటినందిస్తానని చెప్పిన జగన్ దానిని అమలు చేయలేదన్నారు. 300 చెరువులను అభివృద్ధి చేస్తానని, వాటికి నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ నుండి నీటిని తీసుకొచ్చి నింపుతానని ఇచ్చిన వాగ్దానాన్ని కూడా అమలు చేయలేదన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించలేదని, కట్టలేరు బ్రిడ్జి నిర్మించలేదని విమర్శించారు. కోల్డ్ స్టోరేజి నిర్మాణం చేపట్టలేదని, మ్యాంగో ప్రాసెసింగ్ పరిశ్రమను ఏర్పాటు చేయలేదని అన్నారు. ఈహామీలను అమలుకోసం పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న రక్షణనిధి ప్రభుత్వ యంత్రాంగాన్ని గానీ, మంత్రులను లేదా ఆయన ముఖ్యమంత్రిని ఏనాడైనా అడిగారా అని షర్మిల ప్రశ్నించారు. రక్షణనిధి ఒక ఇసుక మాఫియా అని, ఈప్రాంతంలో ఇసుకంత దోసేశారని ఆరోపించారు. ఈ సభకు ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, (మిగతా 6లో)

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి డిల్లీరావు

పారదర్శకంగా నామినేషన్ల పరిశీలన

ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ

నిష్పక్షపాతంగా, అత్యంత పారదర్శకంగా నామినేషన్ల పరిశీలన ప్రక్రియ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. చట్ట నిబంధనలు, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా నామినేషన్ల పరిశీలన జరిగినట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారులు నిర్వహించిన మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేసినట్లు వెల్లడించారు. రిటర్నింగ్ అధికారులకు వివిధ రౌండ్లలో ఇచ్చిన నాణ్యమైన శిక్షణ, సందేహాల నివత్తి సెషన్ల వల్ల ఎలాంటి గందరగోళానికి తావులేకుండా నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరిగినట్లు పేర్కొన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 36 నిబంధనలను కూడా తుచ తప్పకుండా పాటించినట్లు తెలిపారు. చెల్లుబాటైన నామినేషన్లకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను ఫారం-4 ద్వారా వెల్లడించినట్లు పేర్కొన్నారు. ఈ అభ్యర్థుల జాబితాను ఫొటోలతో సహా నోటీస్ బోర్డులో ప్రదర్శించినట్లు తెలిపారు. ఈనెల 29 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు వీలుంటుందని, అనంతరం ఫారం-7ఏ ద్వారా పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితాను నోటిపై చేస్తామని వెల్లడించారు. విజయవాడ పార్లమెంట్ నియోజవర్గానికి మొత్తం 19 మంది నామినేషన్లు చెల్లుబాటు కాగా, 15 మంది నామినేషన్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురైనట్లు తెలిపారు.

అబ్జర్వర్ల పరిశీలన

జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు మంజూ రాజ్‌పాల్, నరేంద్ర సింగ్ బాలి పరిశీలించారు. నామినేషన్ పరిశీలన ప్రక్రియలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులకు పెట్టని కోట పశ్చిమం

• ముగ్గురు మంత్రులను అందించిన నియోజకవర్గం

కథనం మధ్య పేజీలో

పేదలకు అండగా ఎర్ర జెండా

గన్నవరం ప్రాంతంలో ఎన్నో పోరాటాలు

సుందరయ్య స్ఫూర్తితో మరెన్నో సేవలు

కథనం మధ్య పేజీలో

సిపిఎం అభ్యర్థి విజయం కోసం కళారూపాల ప్రదర్శన

ప్రజాశక్తి-గన్నవరం: బిజెపితో జత కట్టిన పార్టీలు ఈ ఎన్నికల తర్వాత ఇంటికి వెళ్లడం ఖాయమని సిపిఎం విజయవాడ రూరల్ మండలం కార్యదర్శి మాతంగి ఆంజనేయులు అన్నారు. ఇండియా వేదిక సిపిఐ, కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం గన్నవరం నియోజక వర్గ అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రజానాట్యమండలి కళాకారులు శుక్రవారం నున్న లో పాటలు, వీధి నాటికల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆంజనేయులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం 99 శాతం మేనిఫెస్టోలో ఉన్న వాటిని పరిష్కరించిందని జగన్ చెబుతున్నారని, ఏమి పరిష్కరించారని ప్రశ్నించారు. అమరావతి రాజధాని నిర్వీర్యం చేయటం, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయలేకపోవటం, అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయకపోవడం, సీపీఎస్ రద్దు వంటి ఏ హామీని నెరవేర్చారని నిలదీశారు. ప్రభుత్వం ఏర్పాటయిన వెంటనే మద్య నిషేధం చేస్తామని చెప్పి చేయలేదని ధ్వజమెత్తారు.గన్నవరం అసెంబ్లీకి సీపీఎం తరపున పోటీ చేస్తున్న కళ్ళం వెంకటేశ్వరరావు, మచిలీపట్నం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గోళ్ల కష్ణను గెలిపించాలని కోరారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీతో జతకట్టడం దురదష్టకరమన్నారు. ఓట్లు చీలకూడదని అంటే బీజేపీతో కలవటమా అని ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులను బలపరుస్తున్న వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలపై భారాలు మోపుతోందని దానికి సానుకూలంగా రహస్యంగా బీజేపీతో సీఎం జగన్ ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు. దేశంలో బీజేపీకి ఎదురుగాలి వీస్తుండటంతో ప్రధాని మోదీ నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రజలను మతాలు, ప్రాంతాలవారీగా చీల్చి ప్రయోజనం పొందాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అయితే 'ఇండియా వేదిక అభ్యర్థులు విజయం సాధించటం ఖాయమన్నారు. ప్రజల పక్షాన పోరాడే ఎర్రజెండా పార్టీలను గెలిపించుకొని చట్ట సభలకు పంపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటరెడ్డి, ఖాసిం పాల్గొన్నారు.

తూర్పులో 17 నామినేషన్లు ఆమోదం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: విజయవాడ తూర్పు నియోజకవర్గంలో 17 నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని రిటర్నింగ్ ఆఫీసర్ భవానీ శంకర్ తెలిపారు. సక్రమంగా లేకపోవడంతో 10 నామినేషన్లు తిరస్కరించినట్లు తెలిపారు. తిరస్కరణకు గురైన వాటిలో గద్దె అనూరాధ, గద్దె క్రాంతి కుమార్, సుధీర కోగంట, యర్రమల రత్నకుమారి, అత్తలూరి ఆదిలక్ష్మీ, ప్రసాద్‌బాబు, ప్రశాకం తిరివీడుల, కనపరెడ్డి విజయశేఖర్ తెల్ల, విజయశేఖర్ తెల్ల ఉన్నారు.

మొదటిపేజీ తరువాయి

పరిశీలన పూర్తి

పొందగా, 3 తిరస్కరించారు. పెనమలూరులో 12 ఆమోదం పొందగా, 5 నామినేషన్లను తిరస్కరించారు. గన్నవరంలో 14 ఆమోదం పొందగా, 10 నామినేషన్లను తిరస్కరించారు.

ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం

కృష్ణాజిల్లాలో వైసిపి, టిడిపి, ఇండియా వేదికలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు ఆమోదం పొందాయి. గుడివాడలో వైసిపి అభ్యర్థి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) అఫిడవిట్‌పై టిడిపి అభ్యంతరాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ పరిగణలోకి తీసుకోలేదు. ప్రభుత్వానికి చెందిన గుడివాడ పాత మున్సిపల్ కార్యాలయాన్ని నాని ఉపయోగించుకున్నట్టు అఫిడవిట్లో చూపలేదనే అంశంపై టిడిపి అభ్యంతరం వ్యక్తం చేసింది.

ఎన్‌టిఆర్ జిల్లాలో 114 తిరస్కరణ

ఎన్‌టిఆర్ జిల్లాలో విజయవాడ పార్లమెంట్, ఏడు అసెంబ్లీ స్థానాలకు మొత్తం 264 నామినేషన్లు దాఖలుకాగా, 150 నామినేషన్లను ఆమోదించారు. 114 నామినేషన్లను తిరస్కరించారు. విజయవాడ పార్లమెంట్ స్థానానికి మొత్తం 34 నామినేషన్లు దాఖలు కాగా, 19 ఆమోదించారు. 15 తిరస్కరించారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు 230 నామినేషన్లు దాఖలుకాగా, 131 నామినేషన్లను ఆమోదించారు. 99 నామినేషన్లను తిరస్కరించారు. జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 9 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మొత్తం 23 మంది అభ్యర్థులు 33 నామినేషన్లు దాఖలు చేశారు. వీటిలో 14 మంది అభ్యర్థులకు చెందిన 24 నామినేషన్లను ఆమోదించారు. మిగిలిన 9 నామినేషన్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. తిరువూరులో 28 నామినేషన్లకు 13 ఆమోదించారు. 15 తిరస్కరించారు. మైలవరంలో 24 మంది అభ్యర్థులు 39 నామినేషన్లు దాఖలు చేయగా, 12 నామినేషన్లు తిరస్కరించారు. నందిగామలో ఆరు నామినేషన్లు తిరస్కరించారు. మొత్తం 17 మంది నామినేషన్ దాఖలు చేయగా, వాటిలో 11 ఆమోదించారు. విజయవాడ పశ్చిమలో 21 నామినేషన్లు తిరస్కరించారు. మొత్తం 38 నామినేషన్ దాఖలు కాగా, 17 ఆమోదించారు. విజయవాడ సెంట్రల్‌లో మొత్తం 48 నామినేషన్లు దాఖలుకాగా, 22 నామినేషన్లను ఆమోదించి 26 నామినేషన్లను తిరస్కరించారు. విజయవాడ తూర్పులో 27 నామినేషన్లు దాఖలుకాగా, 17 నామినేషన్లను ఆమోదించారు. 10 తిరస్కరించారు.

హామీలు ఏమయ్యాయి?

రాజశేఖరరెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కాంగ్రెస్ పార్టీ విజయవాడ ఎంపి అభ్యర్థి భార్గవ్, తిరువూరు నియోజకవర్గ అభ్యర్థి లాం తాంతియా కుమారి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, మద్దిరెడ్డి వెంకటరెడ్డి, మల్లవరపు కుటుంబరావు, ఆళ్ల అమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు మేడా సురేష్, బొడ్డు ప్రకాష్ రావు, సిపిఐ నాయకులు ఎం.ఉదయ్, సుభానీ తదితరులు పాల్గొన్నారు. షర్మిళ మాట్లాడుతున్నప్పుడు జై జగన్ అని నినాదం చేసిన వైసిపి కార్యకర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ప్రసాదంపాడులో యార్లగడ్డ ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం: తనకు గన్నవరం ఎమ్మెల్యేగా నియోజవర్గ అభివద్ధికి కట్టుబడి ఉంటానని, తనకు అవకాశం ఇస్తే ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని గన్నవరం నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు.

శుక్రవారం సాయంత్రం విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు జనవరి నియోజకవర్గం వివరించటం తోపాటు, గన్నవరం నియోజకవర్గ అభివద్ధికి తను చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. గన్నవరంలో ఐటీ సంస్థలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రసాదంపాడు గ్రామంలో కలవకట్ట నివాసితుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు. విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు, రామవరప్పాడు, ఎనికేపాడు గ్రామాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత విజయవాడ బైపాస్ రోడ్ నిర్మాణపనులు వేగవంతం చేస్తామన్నారు. గన్నవరం నియోజకవర్గంలో అరాచక శక్తుల ఆట కట్టించి ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు కషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన

ప్రజాశక్తి:చల్లపల్లి: ఎన్నికల నిబంధనలను అతిక్రమించితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని చల్లపల్లి సిఐ సిహెచ్ నాగప్రసాద్, ఎస్ఐ సిహెచ్ నాగబాబు ప్రజలను హెచ్చరించారు. మండల పరిధిలోని వెలువోలు లో శుక్రవారం సాయంత్రం వాటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ నాగ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఎన్నికలు అయిపోయి వరకు గ్రామాలలో ఎటువంటి గొడవలకు పాల్పడరాదని వివరించారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదైతే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. కావున ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడదరాద ని సూచించారు. వద్ధులు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పరిసర ప్రాంతాలలోని ఇళ్లలో బయట వ్యక్తులకు అవకాశం ఇవ్వరాదని హెచ్చరించారు. వద్ధులకు, ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు ప్రభుత్వం ఆటో ఏర్పాటు చేస్తుంది అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ఎలాంటి సంఘటనలు జరిగిన 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి పడమర వీధిలోని గోసియా పార్క్ దర్గా వద్ద శుక్రవారం ఉదయం పార్టీ మైనారిటీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పఠాన్ కరిముల్లా ఖాన్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ దిల్షాద్ నజరానాల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్ అధికారం చేపట్టాలని ఆకాంక్షించారు. అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ రావు లు అఖండ విజయంతో సాధించాలని కోరారు. జిల్లా పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి సయ్యద్ సికిందర్, ముస్లిం మైనారిటీ మహిళలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాన్ని నివారించిన కాంగ్రెస్, సిపిఎం నేతలు

పెనమలూరు: పెనమలూరు సెంటర్ నుండి ప్రియా పచ్చళ్ల కంపెనీ వరకు బందరు రోడ్డు డివండర్ మధ్యలో ఆకస్మికంగా వచ్చిన మంటలను కాంగ్రెస్ పెనమలూరు అభ్యర్థి ఎలిసెల సుబ్రహ్మణ్యం, సిపిఎం పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు అదుపుచేశారు. వారు శుక్రవారం పెనమలూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కలిసి వాహనంలో వస్తుండగా డివైడర్ మధ్యలో ఎండి గడ్డి కాలుతూ కనిపించింది. ఆ మధ్యలో ఉన్న పచ్చని చెట్లు కూడా కాలిపోతూ మంటలు వ్యాపిస్తుండడాన్ని వారు గమనించారు. దీంతో వెంటనే తమ వాహనాన్ని ఆపి సమీపంలో ఉన్న బకెట్‌తో నీళు తీసుకొచ్చి అదుపు చేశారు. మంటలు వ్యాపించకుండా చూశారు.

సెంట్రల్‌లో 26 నామినేషన్లు తిరస్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : సెంట్రల్ నియోజకవర్గంలో శుక్రవారం 22 నామినేషన్లు ఆమోదం పొందాయని, 26 నామినేషన్లను తిరస్కరించామని నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్ఒ), నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. మొత్తం 48 మంది నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు.

దస్తావేజులు పోయినవి

అవనిగడ్డ మండలం, అవనిగడ్డ గ్రామంలో 1వ వార్డులో నివాసం వుంటున్న గరికపాటి ఆంజనేయులు తండ్రి : గోపాలకృష్ణకు చెందిన పొలం ఒరిజినల్ డాక్యుమెంట్‌లు పోయినవి. నాగాయలంక మండలం, భావదేవరపల్లి రెవెన్యూ పరిధిలోని 4 ఎకరాలకు చెందిన డాక్యుమెంట్ నెం. 459/1990కి చెందిన ఒరిజినల్ దస్తావేజులు ఇటీవల అవనిగడ్డలో ఇంటి నుండి జిరాక్స్ తీయించేందుకు వస్తుండగా మార్గమధ్యంలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగలరు. లేదా నా ఫోన్ నెం. 7731863779కు ఫోన్ చేసి చెప్పగలరు.

ఇట్లు

గరికపాటి ఆంజనేయులు, తండ్రి : గోపాలకృష్ణ, 1వ వార్డు, అవనిగడ్డ, అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా.

ఒరిజినల్ రెక్టిఫికేషన్ డీడ్ పోయినది

నా క్లయింట్ అమ్రితసాయి ఎడ్యుకేషనల్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు రిప్రజెంటెడ్ బై, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కుదరవల్లి రామమోహనరావు గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం గా తెలియజేయునది ఏమనగా - నా క్లయింట్ ది. 22-01-2024 వ తేదీన వారికి చెందిన ఎస్ఆర్ఓ కంచికచర్లలో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ రెక్టిఫికేషన్ డీడ్ నెం. 1446/2007 కంచికచర్లలో జిరాక్సు సెంటర్ నుండి తీసుకు వస్తుండగా ఎక్కడో పోయినవి. ఎక్కడ వెతికిననూ దొరక లేదు. సదరు రెక్టిఫికేషన్ డీడ్ ఎవరికైనా దొరికిన యెడల వారం రోజులలో ఈ క్రింది ఫోన్ కు తెలియజేయగలరు. నెంబర్ : 9885481555

ఇట్లు

యలవర్తి కృష్ణజ్యోతి,
అడ్వకేట్, తెనాలి.
ఫోన్:90325 63589

IN THE COURT OF HON'BLE VII ADDL.METROPOLITAN MAGISTRATE CUM JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT AT: HAYATHNAGAR
O.S.No. 741 OF 2021

Between:
Kandala Goverdhan Reddy
...Plaintiff
AND
Dasa Prabhakar & 2 others
...Defendants
To
Davaluri Babu Rajendra Prasad
S/o. Late D.Satyanarayana,
R/o. Rimmanapudi Village, Pamarru Mandal, Krishna District, A.P.521157.
...Defendants No.3

Please take Notice that, the above said Plaintiff have filed the Suit for Declaration to Declare the document as null and void Perpetual Injunction in respect of suit schedule property against you and others the said case is posted on 09-05-2024 for your appearance at 10.30 a.m. on the above said court, as such please make it convenient to attend on the said date i.e., 09-05-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT //
(D. VENKAT REDDY)
Advocate.
H.No.11-8-157/A, Road No.9,
Kranthi Nagar, Kothapet,
Hyderabad
Cell: 99480 97075.

సూపర్ సిక్స్ పథకాలతో ఆర్థిక భరోసా : టిడిపి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజ కవర్గం జనసేన, బిజెపి పార్టీలు బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు గెలుపును కాంక్షిస్తూ, గన్నవరం టౌన్ టిడిపి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గన్నవరం టౌన్ లోని 136 వ పోలింగ్ బూత్ పరిధి చర్చి రోడ్ లో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గన్నవరం టౌన్ టిడిపి అధ్యక్షులు జాస్తి శ్రీధర్, తులిమెల్లి ఝాన్సీ, గూడపాటి తులసీ మోహన్ తదితరులు మాట్లాడారు.జాస్తి శ్రీధర్, కొమ్మురాజు సుధీర్, గూడపాటి తులసీ మోహన్, మద్దినేని వెంకటేశ్వరరావు, గూడవల్లి చిట్టి, కె.రంగబాబు, గూడవల్లి నాగేశ్వరరావు, సూర్య ప్రకాశ రావు, జాస్తి తాతారావు, కొనసాని శివాజీ, శ్రీనివాసు, జాస్తి ఫణి శేఖర్, తులిమెల్లి ఝాన్సీ పాల్గొన్నారు.

బందరు నియోజకవర్గ వ్యయ పరిశీలకులుగా చవాన్ ప్రవీణ్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మచిలీపట్టణం అసెంబ్లీ నియోజకవర్గంకు వ్యయ పరిశీలకులుగా ఐఆర్ఎస్ అధికారి చవాన్ ప్రవీణ్ మోహన్ దాస్ ను భారత ఎన్నికల సంఘం నియమించినట్లు మచిలీపట్నం నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఎం.వాణి తెలిపారు. మచిలీపట్నం నియోజక వర్గం తో పాటు పెనమలూరు, పామర్రు, అవనిగడ్డ నియోజకవర్గ వ్యయ పరిశీలకులుగా వ్యవహరించ నున్నారు. కనుక ఎన్నికలలో పోటీ చేయుచున్న అభ్యర్థులు ఎవరైనను ఎన్నికల ఖర్చులకు సంబంధించి ఎటువంటి సందేహాలు, సమస్యలు వున్న యెడల మరియు సూచనల కొరకు ఈ సెల్ నంబర్ 8712693651 ను, machilipatna mac.exp.obs.1234@gmail.com అను ఈ మెయిల్ సంప్రదించాలన్నారు.

గుడివాడ బరిలో 17 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ అసెంబ్లీ అభ్యర్థులుగా దాఖలైన 26 నామినేషన్లలో 9 నామినేషన్లను తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి పద్మావతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన పార్టీలతోపాటు ఎన్నికల నిబంధనల ప్రకారంగా ఉన్న 17మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించినట్లు ఆమె తన ప్రకటనలో తెలిపారు.

గన్నవరం నుంచి 14 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన నామినేషన్ల పరిశీలన అనంతరం 14 నామినేషన్లు ఓకే అయ్యాయని ఎన్నికల అధికారి గీతాంజలి శర్మ తెలిపారు. 24 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వాటిని పరిశీలించిన అనంతరం 10 నామినేషన్లను వివిధ కారణాల రీత్యా తిరస్కరించారు. మిగిలిన అభ్యర్థుల నామినేషన్లను ఓకే చేశారు. వీరిలో ప్రధాన పార్టీలైన సిపిఎం నుంచి కళ్ళం వెంకటేశ్వరరావు, టిడిపి నుంచి యార్లగడ్డ వెంకట్రావు, వైఎస్ఆర్సిపి నుంచి వల్లభనేని వంశీ మోహన్ ఉన్నారు.

కొడాలి నాని నామినేషన్లో తప్పుడు సమాచారం

● మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ అసెంబ్లీ వైకాపా అభ్యర్థి, మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) నామినేషన్‌లో తప్పుడు సమాచారం ఇచ్చాడని గుడివాడ ఎన్నికల అధికారిణికి ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా వైకాపా తొత్తుగా వ్యవహరిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు తులసీబాబులు ఆరోపించారు. శుక్రవారం అగ్నిమాపక కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక ఆర్‌డివో కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ అభ్యర్థుల స్క్రూటినీ విషయంలో ఎన్నికల అధికారిణి ఆర్‌డివోకి తాము కొడాలి నాని నామినేషన్ పత్రాల్లో తప్పుడు సమా చారం చేర్చారంటూ ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదన్నారు. నాని గతంలో మంత్రిగా వ్యవహరించి చనిపోయిన నుండి పాత మున్సిపల్ కార్యాలయాన్ని క్యాంపు కార్యాలయంగా వినియోగించినట్లు తెలిపారు. అయితే ఏ ప్రభుత్వ కార్యాలయాన్నీ వినియోగించలేదని కొడాలి నాని తన అఫిడవిట్‌లో పేర్కొన్న నేపథ్యంలో ఆధారాలతో సహా చూపించినా పట్టించుకోలేదన్నారు. ఈ భవనాన్ని అద్దెకిచ్చినట్లు అధికారులు పేర్కొన్న పత్రాలను విలేకర్లకు చూపించారు. దీనితో పాటు కొన్ని కేసుల విషయంలో కూడ తప్పుడు సమాచారమిచ్చిన నాని నామినేషన్ను వెంటనే తిరస్కరించాలని కోరారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : బందరు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎలక్షన్ అబ్జర్వర్ ప్రసాద్ ప్రలధ్ అక్కనూరు శు క్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని బందరు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. మొదట బందరు తాలూకా పోలీస్ స్టేషన్ను సందర్శించి ఆ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్య, గత ఎన్నికల్లో చోటు చేసుకున్న సంఘటనలు మొదలైన అన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నవి అక్కడ పోలీస్ వారు చేపడుతున్న ముందస్తు చర్యల గూర్చి తెలుసుకున్నారు. అనంతరం పోలాటితిప్ప, కోన గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఎస్పి కలిసి సందర్శించి, అక్కడ చుట్టూ ఉన్న భౌగోళిక పరిస్థితులను పరిశీలించారు. సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పకడ్బందీగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేసారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి ఆరా తీశారు.సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు.

కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా కృష్ణా విశ్వవిద్యాలయంలో కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు శు క్రవారం పరిశీలించారు. ముఖ్యంగా పోలింగ్ అనంతరం ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పోలైన ఓట్లతో కూడిన ఈవీఎంలు పోలింగ్ సిబ్బంది కౌంటింగ్ కేంద్రానికి తరలించి భద్రపరుచుటకు ఆయా నియోజకవర్గాల నుండి ఈవీఎంలతో ఎన్ని వాహనాలు వస్తాయి, వాటికి సరిపడు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలన్నారు. పామర్రు, పెడన నియోజకవర్గాలకు సంబంధించి విశ్వవిద్యాలయం భవనాలకు పడమర వైపు పార్కింగ్ ఏర్పాట్లు, మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గం ప్రధాన భవనాల ఎదుట గల ప్రదేశాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు కలెక్టర్ పరిశీలించి మెరక పనులు, చదును చేసే పనులు కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. వర్షం వచ్చినప్పటికీ ఇబ్బందు లేకుండా చూడాలన్నారు. వాహనాల రాకపోకలకు రహదారులు ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల్లోఅవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బందికి, వాహన చోదకులకు మంచినీరు ఆహారం సరఫరా, మొబైల్ టాయిలెట్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రహరీ నిర్మాణ పనులు వేగవంతం గావించి పూర్తి చేయాలని రిజిస్ట్రార్ కె. శోభన్ బాబు, సైట్ ఇంజనీర్కు సూచించారు.కృష్ణ విశ్వవిద్యాలయ ఉప కులపతి జ్ఞానమణి, డిఆర్వో కే. చంద్రశేఖర రావు, ఏడి సర్వే మనీషా త్రిపాటి, పంచాయతీరాజ్ ఎస్ ఇ విజయ కుమారి, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివా సరావు, డిపిఓ నాగేశ్వర నాయక్, కలెక్టర్ వెంట ఉన్నారు.

బుద్ధప్రసాద్ కోడలు ప్రచారం

ప్రజాశక్తి-కోడూరు : అవనిగడ్డ శాసనసభ స్థానానికి మండలి బుద్ధప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ స్థానానికి వల్లభనేని బాలశౌరి పోటీ చేస్తున్నారు. వారి గెలుపును ఆకాంక్షిస్తూ బుద్ధ ప్రసాద్‌కి కోడలు, మండలి వెంకట్రామ్ సతీమణి సాయి సుప్రియ మండల పరిధిలోని లింగారెడ్డిపాలెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి ఇరువురిని గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు. వీరి వెంట కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, లింగారెడ్డి పాలెం సర్పంచ్ యర్రంశెట్టి శ్రీదుర్గ, మాజీ సర్పంచ్ కడవకొల్లు నాంచారయ్య, యర్రంశెట్టి దామోదర్ ఉన్నారు.

వాలంటీర్లపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 24వ తేదీన అవనిగడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు నామినేషన్ వేసే సందర్భంగా ముగ్గురు వాలంటీర్లు పాల్గొన్నా రని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టిడిపి జనసేన నాయకులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాలసుబ్రమణ్యానికి ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఆర్ వో ను కలిసిన వారు మండల పురం ఐదవ సచివా లయం వాలంటీర్ రేపల్లె నరేంద్ర, రేపల్లె సురేష్ రేపల్లె, సుబ్రహ్మణ్యంలపై ఫిర్యాదు చేశారు. టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు దాసినేని శ్రీనివాసరావు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు

జాతీయ స్థాయి పోటీలకు రాకేష్ ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : జాతీయ స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య మోడరన్ పెంటాత్లేన్ అండర్ 19 పోటీలకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి రౌతు రాకేష్ ఎంపికైనట్లు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు శుక్రవారం తెలిపారు. ఈనెల చివరి వారం తిరుపతి లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల అండర్ 19 మోడరన్ పెంటాత్లేన్ పోటీలకు హాజరైన రాకేష్ అసమాన క్రీడా నైపుణ్యం ప్రదర్శించడంతో సెలక్షన్ కమిటీ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు నాగరాజు తెలిపారు. రాకేష్ మహారాష్ట్ర రాష్ట్రం అమరావతి లో 27నుండి జరుగుతున్న జాతీయ స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ 19 మోడరన్ పెంటాత్లేన్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరపున రాకేష్ ప్రాతినిధ్యం వహిస్తాడని నాగరాజు తెలిపారు. ప్రతిభ కనబరచిన రాకేష్ ను ఈ విద్యార్థిని ప్రోత్సహించిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు నాగరాజు, మీరా సాహెబ్ లను ప్రధాన ఉపాధ్యాయులు నిమ్మగడ్డ రవీంద్ర భవాని ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.వి.ఆర్ కిషోర్ అభినందించారు.

పలువురు జనసేనలో చేరిక

ప్రజాశక్తి-చల్లపల్లి : జనసైనికుల ఆత్మీయ సమ్మేళనం చల్లపల్లి యడ్ల వారి వీధిలో అడపా రాం బాబు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాలసౌరి తన యుడు అనుదీప్ పాల్గొన్నారు. మోపిదేవి మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోసూరు రామాంజనేయులు, వైస్సార్ సీపీ కి చెందిన లక్ష్మీపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త వైస్సార్ పార్టీ ముఖ్యులు ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సమీమ్ గోరి జనసేన పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన సైనికులు పాల్గొన్నారు

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం దావాజీ గూడెం పామర్తి నగర్ బస్టాప్‌లో శుక్రవారం మరణించిన అనాథ శవానికి సిఐటియు నాయకులు బడుగు మరియదాసు ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. కొన్ని రోజులుగా బస్ స్టాప్ లో ఉంటున్న అనాథ వ్యక్తి ఎండలకు భరించలేక మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న మరియ దాసు శవాన్ని ప్యాకింగ్ చేసి ట్రాక్టర్‌లో పెట్టి స్మశాన వాటికలు అంత్య క్రియలను చేయించారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించిన మరియదాసును పలువురు అభినందించారు.

అనాథ శవాన్ని ప్యాకింగ్ చేస్తున్న నాయకులు

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అవనిగడ్డ నియోజవర్గం నాగాయలంక మండలానికి చెందిన వైఎస్ఆర్పి నాయకులు మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసి కన్నా నాగబాబు శుక్రవారం టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు ఆధ్వర్యంలో బందర్ పార్లమెంట్ కార్యాలయంలో టిడిపి జండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణ రావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో చేస్తున్న అరాచకాలకు, ఆ పార్టీలకు బానిసలుగా ఉండలేక నేడు తెలుగుదేశం పార్టీ లోకి చేరారన్నారు. అలాగే రానున్న 18 రోజులు కూటమిలోని ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ మండల పార్టీ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, మోర్ల రాంబాబు, యాసం చిట్టిబాబు, బండే శ్రీను, తలశిల స్వర్ణలత,గోపు సత్యనారాయణ,దయాల రాజేశ్వరరావు, బత్తిన దాస్,మాచవరపు ఆది నారాయణ, పైడిపాముల కృష్ణకుమారి, పాల్గొన్నారు.

కండువా కప్పుతున్న కొనకళ్ల నారాయణరావు

రేపు పలువురు జనసేనలో చేరిక

ప్రజాశక్తి - గుడివాడ : ఈ నెల 28వ తేది ఆదివారం తాజా మాజీ ఎంపి వల్లభనేని బాలశౌరి సమక్షంలో జనసేన పార్టీలో చేరుతున్నట్లు మాజీ కౌన్సిలర్ గోకరకొండ బలరామ్, వైసిపికి చెందిన కొయిలాపు రాములు తెలిపారు. శుక్రవారం స్థానిక ముగ్గు బజార్‌లోని గోకరకొండ బలరామ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎంపి బాలశౌరి గుడివాడ పర్యటనలో భాగంగా ఈ నెల 28వ తేదిన జివిఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సభలో తమ అనుచరులు సుమారు 500 మందితో జనసేనలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకర భాస్కర్, వెంపల గోపాల్ ఘంటా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
శుక్రవారం
27 ఏప్రిల్ 2024

అవనిగడ్డలో 13 నామినేషన్లు ఆమోదం

ప్రజాశక్తి- అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ నియోజక వర్గానికి 25వ తేదీ నామినేషన్ల గడువు ముగియగా శుక్రవారం స్క్రూట్ ని నిర్వహించారు. ఇందులో 16 నామినేషన్లకు గాను 13 ఆమోదం పొందినట్లు రిటర్నింగ్ అధికారి బాలసుబ్రమణ్యం తెలిపారు. ఇందులో జాతీయ కాంగ్రెస్ పార్టీ తరఫునుండి అందే శ్రీరామ్ మూర్తి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి సింహాద్రి రమేష్ బాబు, జనసేన పార్టీ అభ్యర్థిగా మండల బుద్ధ ప్రసాద్, బహుజన సమాజ్ పార్టీ నుండి గుంటూరు నాగేశ్వరరావు, జై భీమ్ భారత్ పార్టీ తరపున సముద్రాల అంబేద్కర్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా చెందిన ముంగర నాంచారయ్య, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన బోయన బుద్ధ ప్రసాద్, జాతీయ జనసేన పార్టీకి చెందిన వెంట్రుప్రగడ ఆనంద్ కుమార్, ఇండిపెండెంట్ అభ్యర్థులు మండలి వెంకట్ రామ్, నాదెండ్ల గిరిధర్ నాయుడు, నీల మనోహర్ బాబు, తానంకి చంటిల నామినేషన్లు ఆమోదం పొందినట్లు ఆర్వో చెప్పారు. కాగా మూడు నామినేషన్లు వివిధ కారణాల చేత సక్రమంగా లేనందున తిరస్కరించినట్లు చెప్పారు.

కవి గళం

మేలుకోరా ఓటరా !

విసురుతారు వలలు
చూపుతారు వగలు
నమ్మినావ మునిగేవు నట్టేట
మేలుకోరా పౌరుడా!
భవితవ్యం నీదని తెలుసుకోరా!

నోటు కోసం నీవు ఆశపడితివ
ఐదేండ్లు నీవు బానిసవేరా!
నోటు తీసుకుని ఓటమ్మితే
నిన్ను నీ బిడ్డలను
వేలమేస్తారురా!

గతం గడిపావు
వర్తమానం చూసావు
భవితవ్యం నీ ముందుందది
ఎన్నుకోరా భరత ఓటర
నీదు ఓటుతో నిస్వార్థ నేతను

అమలు చేయలేని
ఆశల వలవేసి
అధికార వ్యామోహంతో
వాగ్దానాల వల విసురుతారు
వలలో పడ్డావో
వదిలేసి వెళతారు

నోటు మాటున ఓటెయ్యకు
ప్రజాస్వామ్యాన్ని కాటెయ్యకు
ఎన్నుకోరా భారతీయుడా!
మచ్చలేని మంచి నేతను

- కంకట సుబ్బారావు

కమ్యూనిస్టులకు పెట్టని కోట పశ్చిమం

• ముగ్గురు మంత్రులను అందించిన నియోజకవర్గం

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కమ్యూనిస్టులకు కంచు కోటగా ఉండేది. తమ్మిన పోతరాజు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి రెండు దఫాలు పోటీ చేసి గెలుపొందారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నుండి సర్ధార్ మరుపిళ్ల చిట్టి కూడా రెండు దఫాలు ఇక్కడి నుంచే విజయం సాధించారు. 1952లో విజయవాడ ఒకే ఒక్క నియోజకవర్గంగా ఉండేది. 1952లో పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి సర్ధార్ మరుపిళ్ల చిట్టిపై ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి తమ్మిన పోతరాజు విజయం సాధించారు. ఆ తర్వాత విజయవాడ ఉత్తరం నియోజకవర్గంగా మార్పు చెందింది. ఈ నేపథ్యంలో 1955లో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి తమ్మిన పోతరాజుపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్ధార్ మరుపిళ్ల చిట్టి గెలుపొందారు. 1962లో వీరిద్దరే పోటీ పడగా, తమ్మిన పోతురాజు విజయం సాధించారు.

ప్రజాశక్తి - వన్‌టౌన్

1952 నుంచి ఇప్పటివరకూ 15 సార్లు పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నికలు జరిగాయి. రెండు సార్లు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు గెలుపొందగా, మూడుసార్లు సిపిఐ అభ్యర్థులు విజయం సాధించారు. ఆరుసార్లు కాంగ్రెస్ విజయం సాధించింది. వైసిపి రెండుసార్లు గెలుపొందింది. టిడిపి, పిఆర్‌పి ఒక్కోసారి విజయం సాధించాయి. కాంగ్రెస్ తరపున ఐదుగురు శాసనసభ్యులుగా గెలుపొంది సేవలందించారు. 1955, 1967ల్లో సర్ధార్ మరుపిళ్ళ చిట్టి రెండు సార్లు విజయం సాధించగా, 1972లో ఆసీఫ్ పాషా, 1978లో పోతిన చిన్నా, 1989లో ఎంకె.బేగ్, 1999లో జలీల్‌ఖాన్ ఆ పార్టీ తరపున గెలుపొందారు.

పశ్చిమంలో తొలి విజయం కమ్యూనిస్టులదే

పశ్చిమ నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా 1952లో జరిగిన ఎన్నికల్లో తొలి విజయం కమ్యూనిస్టులదే. 1952, 1962లో రెండు సార్లు ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీ తరపున తమ్మిన పోతరాజు విజయం సాధించారు. 1952లో తమ్మిన పోతరాజుకు 17,169 ఓట్లు రాగా, సమీప కాంగ్రెస్ అభ్యర్థి మరుపిళ్ళ చిట్టికి 13,500 పోలయ్యాయి. దీంతో 3,669 ఓట్ల మెజారిటీతో తమ్మిన గెలుపొందారు. 1955లో పోటీపడిన కాంగ్రెస్ అభ్యర్థి మరుపిళ్ళ చిట్టికి 17,092 ఓట్లు పడగా, ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి తమ్మిన పోతరాజుకు 13,058 ఓట్లు పోలయ్యాయి. దీంతో తమ్మిన 4,034 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1962లో ఉమ్మడి క మ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా తమ్మిన పోతరాజు పోటీ చేయగా ఆయనకు 28,979 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి మరుపిళ్ళ చిట్టికి 24,123 ఓట్లు వచ్చాయి. దీంతో తమ్మిన 4,856 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. 1967లో జరిగిన ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి తమ్మిన పోతరాజుపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మరుపిళ్ళ చిట్టి 2548 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1972లో స్వతంత్ర అభ్యర్థిగా తమ్మిన పోతరాజు, కాంగ్రెస్ అభ్యర్థి ఆసీఫ్ పాషా పోటీపడ్డారు. ఆసీఫ్ పాషా 3949 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అప్పుడు ఆసీఫ్ పాషాకు న్యాయ శాఖ మంత్రి పదవి దక్కింది. 1978లో కాంగ్రెస్ నుంచి పోతిన చిన్నా, జనతా పార్టీ నుంచి మహమ్మద్ ఇంతియాజుద్దీన్ పోటీపడ్డారు. పోతిన చిన్నా 4389 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1983లో ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నుంచి ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న బి.ఎస్.జయరాజ్ పోటీలో నిలవగా, కాంగ్రెస్ నుండి పోతిన చిన్నా, సిపిఎం మద్దతుతో సిపిఐ అభ్యర్థిగా ఉప్పలపాటి రామచంద్రరాజు పోటీచేశారు. ముక్కోణపు పోటీలో తెలుగుదేశం పార్టీకి చెందిన బిఎస్ జయరాజ్ 1538 ఓట్ల తేడాతో గెలుపు సాధించారు. తిరిగి రెండేళ్లకే 1985లో ఎన్నికలు జరగ్గా టిడిపి, సిపిఎం బలపరిచిన సిపిఐ అభ్యర్థి ఉప్పలపాటి రామచంద్రరాజు తిరిగి పోటీచేశారు. ప్రత్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎం.కె.బేగ్ పోటీ చేశారు. ఉప్పలపాటి రామచంద్రరాజు 7301 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి ఎం.కె.బేగ్, సిపిఐ అభ్యర్థి కొరగంజి చంద్రశేఖర్ రావు (శేఖర్‌బాబు) పోటీపడగా, బేగ్ 18,200 ఓట్ల తేడాతో గెలుపొందారు. బేగ్ అప్పుడు బేగ్‌కు సాంకేతిక విద్యా శాఖ మంత్రి పదవి దక్కింది. 1994లో టిడిపి, సిపిఎం బలపర్చిన సిపిఐ అభ్యర్థిగా కాకర్లపూడి సుబ్బరాజు పోటీ చేసి 60,369 ఓట్లు సాధించగా, కాంగ్రెస్ నుండి పోటీచేసిన ఎంకె.బేగ్‌కు 44,393 ఓట్లు పడ్డాయి. దీంతో సుబ్బరాజు 15976 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1999లో త్రిముఖ పోటీ జరిగింది. కాంగ్రెస్ తరపున జలీల్ ఖాన్, టిడిపి తరపున కె.నాగుల్ మీరా, సిపిఎం బలపర్చిన సిపిఐ అభ్యర్థిగా కె.సుబ్బరాజు తలపడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి జలీల్ ఖాన్ 3108 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2004లో ఉభయ కమ్యూనిస్టులు, కాంగ్రెస్ మధ్య జరిగిన అవగాహనలో భాగంగా సిపిఐ అభ్యర్థిగా షేక్ నాసర్‌వలి పోటీచేశారు. అప్పటివరకూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎంకె.బేగ్ ఆపార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేశారు. దీంతో షేక్ నాసర్ వలీపై టిడిపి ఎం.కె బేగ్‌ను నిలిపింది. బేగ్ 26,519 ఓట్లతో తేడాతో ఓటమిని మూటగట్టుకున్నారు. 2009 ప్రముఖ హీరో చిరంజీవి 'ప్రజారాజ్యం' పార్టీని స్థాపించారు. ఆ ఎన్నికల్లో రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన వెలంపల్లి శ్రీనివాసరావు ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీచేశారు. కాంగ్రెస్ నుంచి మాజీ మేయర్ మల్లికా బేగం, టిడిపి, సిపిఎం, సిపిఐ పొత్తులో భాగంగా సిపిఐ అభ్యర్థి కె.సుబ్బరాజు పోటీ చేశారు. కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోవడంతో జలీల్‌ఖాన్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేశారు. ఈ చతుర్ముఖ పోటీలో ప్రజారాజ్యం నుంచి వెలంపల్లి శ్రీనివాసరావు 8342 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కొద్ది కాలం అనంతరం ప్రజారాజ్యం పార్టీని చిరంజీవి కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయటంతో వెలంపల్లి కాంగ్రెస్ తరపున ఎంఎల్ఏగా కొనసాగారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఆకుల శ్రీనివాస కుమార్, వైసిపి నుండి జలీల్ ఖాన్, కాంగ్రెస్ రాజీనామా చేసిన వెలంపల్లి తెలుగుదేశం పొత్తుతో బిజెపి తరపున పోటీ చేశారు. వైసిపి నుండి జలీల్ ఖాన్ 3108 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కొద్దికాలం తర్వాత జలీల్‌ఖాన్ వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. అప్పుడు అధికారంలో ఉన్న టిడిపి ఆయనకు రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ పదవిని కట్టబెట్టింది. వెలంపల్లి బిజెపికి రాజీనామ చేసి వైసిపిలో చేరారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసిపి నుండి వెలంపల్లి శ్రీనివాసరావు, టిడిపి నుండి జలీల్ ఖాన్ కుమార్తె షబానా ఖాతూన్ పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి మట్టా జోబ్ రత్నకుమార్ పోటీ చేశారు. సిపిఐ, సిపిఎం, జనసేన పార్టీ ఒప్పందంలో భాగంగా జనసేన నుండి పోతిన వెంకట మహేష్ పోటీలో నిలిచారు. టిడిపికి చెందిన షబానా ఖాతూన్‌పై వైసిపికి చెందిన వెలంపల్లి శ్రీనివాసరావు 7671 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దీంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో ఆయనకు దేవాదాయ శాఖ మంత్రి పదవి దక్కింది. 2024లో మే 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఎం, ఇండియా వేదిక బలపరచిన సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు, వైసిపి నుండి షేక్ ఆసీఫ్, టిడిపి, జనసేన బలపరచిన బిజెపి అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) పోటీపడుతున్నారు.

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	సమీప ప్రత్యర్థి	పార్టీ	మెజారిటీ
(విజయవాడ)					
1952	తమ్మిన పోతరాజు	సిపిఐ	మరుపిళ్ల చిట్టి	కాంగ్రెస్	3,669
విజయవాడ ఉత్తరం					
1955	మరుపిళ్ల చిట్టి	కాంగ్రెస్	తమ్మిన పోతరాజు	సిపిఐ	4,034
1962	తమ్మిన పోతరాజు	సిపిఐ	మరుపిళ్ల చిట్టి	కాంగ్రెస్	4,856
పశ్చిమం					
1967	మరుపిళ్ల చిట్టి	కాంగ్రెస్	తమ్మిన పోతరాజు	సిపిఎం	2,548
1972	ఆసీఫ్ పాషా	కాంగ్రెస్	తమ్మిన పోతరాజు	ఇండి	3,949
1978	పోతిన చిన్నా	కాంగ్రెస్	ఎమ్‌డి.ఇంతియాజుద్దీన్	జనతా	4,389
1983	బిఎస్.జయరాజ్	టిడిపి	యు.రామచంద్రరాజు	సిపిఐ	1,538
1985	యు.రామచంద్రరాజు	సిపిఐ	ఎంకె.బేగ్	కాంగ్రెస్	7,301
1989	ఎంకె.బేగ్	కాంగ్రెస్	కె.శేఖర్‌బాబు	సిపిఐ	18,200
1994	కాకర్లపూడి సుబ్బరాజు	సిపిఐ	ఎంకె.బేగ్	కాంగ్రెస్	15,976
1999	జలీల్‌ఖాన్	కాంగ్రెస్	నాగూల్‌మీరా	టిడిపి	3,108
2004	షేక్ నాసర్‌వలి	సిపిఐ	ఎంకె.బేగ్	టిడిపి	26,519
2009	వెలంపల్లి శ్రీనివాసరావు	పిఆర్‌పి	మల్లికాబేగం	కాంగ్రెస్	8,342
2014	జలీల్‌ఖాన్	వైసిపి	వెలంపల్లి శ్రీనివాసరావు	బిజెపి	3,108
2019	వెలంపల్లి శ్రీనివాసరావు	వైసిపి	షబానా ఖాతూన్	టిడిపి	7,671

పేదలకు అండగా ఎర్రజెండా

• గన్నవరం ప్రాంతంలో ఎన్నో పోరాటాలు • సుందరయ్య స్ఫూర్తితో మరెన్నో సేవలు

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం పేదలను పోరాటాల వైపు నడిపించేందుకు సిపిఎం చేసిన సేవలను, కషిని ప్రజలు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారు. ముస్తాబాద, వీరపనేని గూడెం, గొల్లనపల్లి, కొండపావులూరు, పురుషోత్తపట్నం గ్రామాల్లో కొండ ప్రాంత నివాసిత ఇళ్లకు బి ఫారం పట్టాలు ఇవ్వాలని పోరాటం చేసి ఎంతో మందికి పట్టాలు ఇప్పించింది. దీంతో పేదలు ఎర్ర జెండాకు కొన్ని దశాబ్దాలుగా అండగా నిలుస్తున్నారు. గన్నవరం నియోజకవర్గం ఏర్పడిన తర్వాత మొదటి శాసనసభ్యులుగా మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య ఎన్నికయ్యారు. మూడు పర్యాయాలు (అనగా 15 సంవత్సరాలు) ఇక్కడి ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఆ కాలంలో పేద వర్గాలకు, సామాన్యలకు, రైతులకు అండగా నిలిచారు. ఎటువంటి సౌకర్యాలకు నోచుకోకుండా మారుమూల ప్రాంతాల్లో ఉండే శివారు గ్రామాలకు లింకు రోడ్ల సదుపాయం కల్పించారు. బాపులపాడు మండలం చిరివాడ గ్రామంలో ముంపు సమస్య పరిష్కారానికి ఆయన ఎంతో కషి చేశారు. డ్రైనేజ్ బోర్డు చైర్మన్‌గా సుందరయ్య ఉన్న రోజుల్లో ఏలూరు కాల్వ తవ్వకం పనులు చేయించి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చేశారు. తద్వారా ప్రజల హదయాలలో ఎర్ర జెండాకు సుస్థిర స్థానాన్ని ఏర్పర్చారు. సుందరయ్య వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని మూడు దశాబ్దాలుగా పార్టీ నాయకత్వం పేదల కోసం నియోజకవర్గంలో పనిచేస్తూనే ఉంది. ముస్తాబాద కొండగట్టుపై ఇళ్లు నిర్మించుకున్న వారికి రోడ్లు వేయాలని, కొండ క్రింద ప్రాంతంలో నివసించే వారికి, ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు పైపులైన్లు వేసి, వాటర్ ట్యాంక్ నిర్మాణాలు చేపట్టాలని ప్రజలతో కలిసి పోరాటం చేసి సమస్య పరిష్కారానికి సిపిఎం కషి చేసింది. వీధిలైట్లు, సైడు కాల్వల నిర్మాణానికి కృషి చేసింది. ప్రస్తుతం కొండపై నివసించే ప్రజలంతా రోజువారి కూలీలు, భవన నిర్మాణ కార్మికులు. అత్యధికంగా పేదవర్గాలు జీవనం సాగిస్తున్నారు. వీరి సమస్యల పరిష్కారం కోసం, ఇతర ప్రయోజనాల కోసం కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులు, నాయకులు చేసిన కషి ఫలితంగా అనేక మౌలిక వసతులు వనగూరాయి. పేదల నివాస ప్రాంతాలలో, వివిధ కాలనీల్లో ప్రధాన రోడ్ల నిర్మాణానికి స్థానిక కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలను భాగస్వాములను చేశారు. ఉంగుటూరు మండలంలో ముంపు ప్రాంతాలపై కషి, బుడమేరు కట్ట ఆధునికీకరణకు సిపిఎం పోరాటాలు చేసింది. కాల్వ తవ్వకం పనుల్లో భాగంగా భూములు కోల్పోయిన పేద రైతులకు పరిహారం వచ్చేలా కషి చేశారు. ఉంగుటూరు, ఆముదాలపల్లి, కొయ్యగూరపాడు, లంకపల్లి, ఎలుకపాడు తదితర గ్రామాల్లో నివాసితులకు ముంపు సమస్య నుంచి శాశ్వత పరిష్కారానికి సిపిఎం నాయకులు చేసిన కషి మరువలేనిది. గ్రామస్థాయిలో కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులంతా తమ పదవీకాలంలో అవినీతి మరక లేకుండా, రాజీ పడకుండా అభివద్ధికి నిరంతరం కషి చేశారు. మానికొండ సూర్యవతి, సిఎల్ రాయుడు వంటి వారున్నారు. పంచాయతీ, మండల పరిషత్ సమావేశాల్లో సమస్యలపై చర్చించి ఉమ్మడి నిర్ణయాలను శక్తివంచన లేకుండా అమలు చేశారు. అభివద్ధికి దిక్సూచిగా నిలిచారు. ముఖ్యంగా వీరపనేనిగూడెం గ్రామంలో పారిశ్రామిక వాడ కోసం పేద రైతుల భూములు సేకరించి వారికి సరైన ధర ఇవ్వకపోవడంపై సిపిఎం ఆధ్వర్యంలో నెలరోజులపాటు పోరాటం సాగింది. చివరకు ప్రభుత్వం దిగివచ్చి రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇచ్చింది. రైతులకు న్యాయం జరిగేలా సిపిఎం పోరాడింది. అలాగే ఇళ్ల స్థలాలు, పేదల భూముల సమస్యలపైన పోరాటం చేసి వారికి అండగా నిలిచింది. విమానాశ్రయ విస్తరణలో ఇల్లు స్థలాలు, పొలాలు కోల్పోయిన రైతుల పక్షాన కమ్యూనిస్టులు పోరాటం చేశారు. అందులో సిపిఎం నాయకులు కీలక పాత్ర పోషించారు. దావాజీగూడెం, అల్లాపురం గ్రామాల్లో దళితుల పక్షాన నిలబడి పోరాటం చేసి వారికి ఇళ్ల స్థలాలు వచ్చేలా చేశారు. ప్రభుత్వం సేకరించిన భూముల్లో మౌలిక వసదుపాయాలు కల్పించి పేదలు ఇళ్లు కట్టుకునేందుకు ఆర్థిక చేయూత అందించాలని ప్రభుత్వంపై పోరాటం చేశారు. ప్రభుత్వం ఈ సమస్యను పెండింగ్ పెట్టినా సిపిఎం పేదల పక్షాన నిలబడి అనేకసార్లు పోరాటం చేయడం ద్వారా కొంతవరకు పేదలకు న్యాయం జరిగేలా చేశారు. ఎన్‌టిటిపిఎఫ్ ఖాళీ స్థలంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పోరాడిన సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, మరో పదిమందిని ప్రభుత్వం రాజమండ్రి జైలుకు పంపింది. తేలప్రోలు గ్రామంలో నీటి మీటర్లకు వ్యతిరేకంగా చేసిన ఉద్యమంలో కూడా అరెస్టయి గన్నవరం జైల్లో ఉన్నారు. ఏలూరు కాల్వ మళ్లింపు సమయంలో సిపిఎం రైతుల పక్షాన నిలబడి పెద్దఎత్తున పోరాటం సాగించింది. ఆ పోరాటానికి కళ్లం వెంకటేశ్వరరావు నేతృత్వం వహించి రెండు నెలలపాటు ఆ పోరాటం సాగడంలో కీలకంగా వ్యవహరించారు. పోలవరం కాల్వ తవ్వకంలో భూములు కోల్పోయిన రైతుల పక్షాన సిపిఎం నిలబడి పోరాడింది. ఎంతోమంది రైతులకు అండగా నిలిచి వారికి పరిహారం వచ్చేలా చేసింది. బ్రహ్మయ్య లింగం చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయాలని అనేకసార్లు ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్ళింది. మల్లవల్లి గ్రామంలో పారిశ్రామిక అభివద్ధితోపాటు భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని అనేకసార్లు ఉద్యమించింది ఎర్రజెండా. హనుమాన్ జంక్షన్లో డెల్టా షుగర్ ఫ్యాక్టరీ మూసివేతకు వ్యతిరేకంగా కార్మికులు, రైతుల పక్షాన నిలబడి పోరాడింది. ఉంగుటూరు మండలంలో కౌలు రైతుల సమస్యలపై సిపిఎం పెద్దఎత్తున పోరాటం చేసి కౌలుదారులకు గుర్తింపు కార్డులు, రుణాలు వచ్చేలా చేసింది. ఈపోరాటం రాష్ట్రానికే స్ఫూర్తిగా నిలిచింది. ప్రజలకు ఏ సమస్య వచ్చినా "మేమున్నాం" అంటూ కమ్యూనిస్టులు ముందు పీఠిన నిలబడ్డారు.

కమ్యూనిస్టులను గెలిపిస్తే ఉచితంగా మంచినీటి సరఫరా

• ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ నేతలు బాబూరావు, గురునాధం, భాస్కరరావు

సమస్యలు తెలుసుకుంటున్న బాబురావు

ప్రజాశక్తి-విజయవాడ : కమ్యూనిస్టులను, ఇండియా వేదికని గెలిపించినట్లయితే పేదలకు ఉచితంగా మంచినీరు ఇవ్వడంతో పాటు ప్రజలకు భారమైన నీటి మీటర్లను అడ్డుకుంటాం అని సెంట్రల్ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. విజయవాడ సెంట్రల్ 29వ డివిజన్ దుర్గాపురం, బావాజీపేట, గులాబీ తోట, సుందర్ నగర్ కాలనీ, పున్నయ్య కాలనీ తదితర ప్రాంతాల్లో బాబురావు, కాంగ్రెస్ నాయకులు వి గురునాధం, సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కెవి భాస్కరరావు, నాయకులు, ఇతర నేతలు, కార్యకర్తలు శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం బిగించబోతున్న నీటి మీటర్లను ప్రదర్శించారు. నీటి మీటర్ల ప్రమాదాన్ని ప్రజలకు వివరించారు. చిరు వ్యాపారులను, పండ్లవ్యాపారులను కలుసు కున్నారు. స్థానిక ప్రజలను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ...మోడీ ప్రభుత్వం అమత్ పథకం పేరుతో దేశవ్యాప్తంగా మంచి నీటి మీటర్లకు ఆదేశాలిచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం అప్పుల కోసం కేంద్రంతో కుమ్మక్కయి విజయవాడలో లక్ష నీటి మీటర్లు బిగించడానికి టెండర్లు పిలిచారన్నారు. 24 గంటల నీటి పథకం పేరుతో ప్రజలను మభ్య పరుస్తున్నారన్నారు. మధురానగర్, పసవుతోట ప్రాంతంలో 700 ఇళ్లకు నీటి మీటర్లు బిగించారన్నారు. సిపిఎం నేతత్వంలో స్థానిక ప్రజలు పోరాడి మీటర్లను తొలగింప చేసుకున్నారన్నారు. పోరాడకపోతే విజయవాడ నగర వ్యాప్తంగా నీటి మీటర్లు బిగించి ఉండేవారన్నారు. తాత్కాలికంగా ఎన్నికల వరకు ఆగి, ఎన్నికల అనంతరం మీటర్ల బిగించడానికి కుట్రపన్ను తున్నారన్నారు. బిజెపితో జతకట్టిన తెలుగుదేశం. నీటి మీటర్లను అడ్డుకోలేదని, గతంలో నీటి మీటర్లకు టిడిపి ప్రయత్నించిందని గుర్తు చేశారు. ఆరోజు కమ్యూనిస్టులు పోరాడారని, కష్ణానది తీరాన ఉండి, నగరపాలక సంస్థ విజయవాడలో మంచినీళ్లతో వ్యాపారం చేస్తోందని దుయ్యబట్టారు. గతంలో తెలుగుదేశం కార్పొరేషన్‌లో అధికారంలో ఉన్న కాలంలో రూ. 50 -80 రూపాయల నుండి నెలకు 200-300రూపాయలకు పెంచారని తీవ్రంగా మండిపడ్డారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం 7శాతం మంచినీటి చార్జీలు పెంచారని, ప్రస్తుతం వైసిపి అదే బాటలో నడుస్తోందన్నారు. నేడు మోడీ బిజెపి పట్టణ సంస్కరణ పేరుతో పౌర సదుపాయాలను వ్యాపార సరుకులుగా మార్చారన్నారు. నీటి మీటర్ల ఎదుర్కోవాలంటే కమ్యూనిస్టులను, ఇండియావేదిక పార్టీలను బలపరిచి వారిని ఎన్నుకోవాలన్నారు. ఇప్పటివరకు కమ్యూనిస్టులు పోరాడి నీటి మీటర్లను అడ్డుకున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు వి గురునాధం మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సి.పి.ఎం అభ్యర్థి బాబురావును గెలిపించినట్లయితే నీటి మీటర్లను అడ్డుకుం దామని పిలుపునిచ్చారు. అంతే కాకుండా పేదవారందరికీ ఉచితంగా మంచినీరు అందించే విధంగా కషి చేస్తామన్నారు. స్వచ్ఛమైన కష్ణ నది మంచినీటిని అందరికీ అందిస్తామన్నారు. సిపిఐ నాయకులు భాస్కరరావు మాట్లా డుతూ... బాబూరావును గెలిపించి నట్లయితే విజయవాడను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడానికి వీలవుతుందన్నారు. చిరు వ్యాపారులకు అండగా నిలిచేది కమ్యూనిస్టులు, ఇండియా వేదిక పార్టీలేనని అన్నారు. అందుకే చిరు వ్యాపారులందరూ సి.పి.ఎం బాబురావుకు ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ సి.పి.ఎం, సి.పి.ఐ నేతలు బి.రమణ రావు, ఆంధ్ర మల్యాద్రి, బుజ్జి, కేవీ. భాస్కరరావు ఎన్.శ్రీనివాస్, మల్లంపల్లి శివ, బాలాజీ, ఆశ, షకీలా తదితరులుపాల్గొన్నారు.

బిజెపి మతోన్మాద విధానాలను తిరస్కరించండి

• గన్నవరం నియోజకవర్గ సిపిఎం అసెంబ్లీ అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఉంగుటూరు : రాష్ట్రంలో ఎన్డీయే కూటమి, వైసీపీ పార్టీలు అధికారంలోకి రావడానికి ప్రజలను మభ్యపెట్టి అనేక రకాల ప్రలోభాలను ప్రయోగిస్తుందని, ఆ ప్రలోభాలకు లొంగకుండా చైతన్యవంతంగా ఆలోచించి ఓటు చేయవలసిన అవసరం ఈ ఎన్నికల్లో ఉందని సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరిచిన గన్నవరం నియోజకవర్గ సిపిఎం అసెంబ్లీ అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని తరిగొప్పల మానికొండ నందమూరు, వేంపాడు, చాగంటిపాడు,చికినాల, బొకినాల గ్రామాలలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలతో కళాకారుల డప్పు వాయిద్యాలతో గ్రామాలలో ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి అవలంబిస్తున్న మతోన్మాద ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు గమనించాలని కోరారు. రాష్ట్రంలో అదికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిని ఒకరు సంస్కార హీనంగా విమర్శలు చేసుకుంటూ అధికారం కోసం వెంపర్లాడటం ప్రజలు గమనించాలని అన్నారు. ఈ ప్రాంతంలో రైతు కౌలు రైతులు గా వ్యవసాయ మీద ఆధారపడి జీవిస్తున్నారని అలాంటి రైతులకు నవంబర్ నెలలో తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు నేటికీ నష్ట పరిహారం ఇవ్వలేదు అని, జనవరి నెల లో అమ్మిన ధాన్యంనకు మార్చి వరకు నగదు చెల్లింపులు జరగలేదని ఆవిషయం పై అదికార ప్రతిపక్ష పార్టీలు నోరు తెరిచి మాట్లాడారు కానీ అధికారం మాత్రం కావాలా అని అన్నారు. ధాన్యం కొనుగోలు సందర్భంగా రైతుల ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ప్రభుత్వం 75 కిలోల ధాన్యం బస్తా రూ 1638/- ల కు కొనుగోలు చేస్తామని 12,13 వందల రూపాయల కు మించి కొనుగోలు చేసిన పరిస్థితి లేదన్నారు. కాతా కూలీ ప్రభుత్వమే ఇస్తుందన్నారు కానీ ఏ ఒక్క రైతు కు చెల్లించిన దాఖలాలు లేవని విమర్శించారు. ఈ విషయాలపై మాట్లాడటం చేతకాని పార్టీలకు అదికారం ఇస్తే ఏ విధమైన ప్రయోజనాలు కలుగుతాయి అనేది ఆలోచించాలి అని అన్నారు. అధికార , ప్రతి పక్ష పార్టీలు ఈ రాష్ట్రంలో అధికారంలోకి రావడం తద్వారా బిజెపి పంచన చేరి వీరి పై ఉన్న కేసులు మాఫీ చేసుకోవడమే లక్ష్యం అని విమర్శించారు. దేశం లో ఒకే మతం ఉండాలని, ఒకే భాష మాట్లాడాలని ప్రజల మధ్య విద్వేషం రెచ్చగొట్టే చర్యలకు పూనుకోవడం దుర్మార్గపు చర్య అని అన్నారు. అలాంటి బిజెపి కి వైసిపి పరోక్షంగా, టిడిపి, జనసేన ప్రత్యక్షంగా మద్దతు పలకడం ద్వారా దేశ వినాశనానికి దారితీస్తుంది అని అన్నారు. ఇలాంటి కుటిల రాజకీయాలను పూర్తిగా వ్యతిరేకించాలని దేశ సమైక్యతకు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా వేదిక ఏర్పాటు చేశారని అన్నారు. దీనిని అందరూ అర్థం చేసుకుని మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు గొల్లు క్రిష్ణ హస్తం గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని, గన్నవరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి వి లక్ష్మణస్వామి, మండల పార్టీ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, మండల పార్టీ నాయకులు కె



మాట్లాడుతున్న కళ్ళం వెంకటేశ్వరరావు

కొనసాగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఐదో రోజు శుక్రవారం దేవస్థానంలో కలశస్నపనం, హోమం, బలిహరణ, వసంతోత్సవం, చక్ర తీర్థం, ధ్వజ ఆరోహణం వంటి కార్యక్రమాలు ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణ చార్యులు, పరాంకుశం వాసుదేవా చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి మరియు సహాయ కమిషనర్ కే సాంబశివరావు ఆధ్వర్యంలో భక్తులు విశేషంగా విచ్చేసి స్వామివారి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఎన్టీఆర్ జిల్లా పోలీసు పరిశీలకుడు ప్రీతీందర్ సింగ్, మంజు రాజ్‌పాల్, తిరువూరు, విజయవాడ తూర్పు, విజయవాడ పశ్చిమం, విజయవాడ సెంట్రల్, జనరల్ అబ్జర్వర్, జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి, శ్రీతో పాటు నోవా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, నిమ్రా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ మెడికల్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లను సందర్శించారు. వెస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ టి.హరి కృష్ణ, పశ్చిమ డివిజన్ పి.మురళీకృష్ణా రెడ్డి స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా చర్యల గురించి సూచనలు చేశారు.

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ప్రజలంతా నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని విజయవాడ పశ్చిమ డివిజన్ ఏసీపీ మురళీకృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం ఓటర్లకు భరోసా కల్పించేందుకు పశ్చిమ ఇబ్రహీంపట్నంలో పారామిలటరీ బలగాలు, స్టేషన్ సిబ్బందితో కవాత్ నిర్వహించారు. ప్రతి విధి తిరిగి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల నిర్వహణ కోసం అని ఏర్పాట్లు చేశామని, సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేస్తామని తెలిపారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి వారి కదలికలను పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సీఐ ముత్యాల సత్యనారాయణ, ఎస్ఐ పాపారావు, పారామిలటరీ సిబ్బంది, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పోతిన బేసికంటేశ్వరుడు రాజీనామా

ప్రజాశక్తి - వన్‌టౌన్: కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీ పదవులకు ఏపీసీసీ సెక్రెటరీ, సర్దార్ శ్రీ మరుపిళ్ళ చిట్టి కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం అధ్యక్షులు పోతిన బేసికంటేశ్వరుడు(బేసు) శుక్రవారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు షర్మిల రెడ్డికి పంపిస్తున్నట్లు చెప్పారు. కాగా సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పైల బాల శ్రీనివాసరావు కూడా కాంగ్రెసు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేశారు. చిట్టి కార్యాలయ శాశ్వత సెంబర్ పనుకు రమేష్ బాబు కూడా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు.

లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో టెండర్లు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి గ్రామములో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానానికి లోయస్టు టెండరుదారులుగా 1. నిత్య అన్నదానానికి, లడ్డు ప్రసాదం వగైరాలుకు కిరాణా ఐటమ్స్(ప్రొవిజెన్స్) సరఫరా 2. శ్రీ స్వామి వారి అమ్మవార్ల నిత్య అలంకరణ పూలు-పూల దండలు సరఫరా 3.శేష వస్త్రములు/ పట్టు దోవతులు వగైరాలు సరఫరా 4.ఎలక్ట్రికల్, వాటర్ గూడ్స్, జనరేటర్ గూడ్స్ సరఫరా 5. షామియానా, టెంటు ఐటమ్స్ అద్దెలకు ఏర్పాటు 6.ఫ్లెక్సిస్ ప్రింటింగ్ 7.స్పెషల్ లైటింగ్ %ఆ% మైక్ సిస్టం 8. సానిటేషన్ ఐటమ్స్ సరఫరా 9. కూరగాయలు సరఫరా 10.పాలు, పెరుగు సరఫరా 11. సిసి కెమెరాలు, ఎల్ ఈ డి స్క్రీన్స్ ఏర్పాటు, ల్యాప్ ట్యాప్, ప్రింటర్ విత్ స్కానర్ సరఫరా 2024- 25 సం.లో టెండరు ఖరారు చేయబడిన రోజు నుండి 1 సంవత్సరము వరకు చేయుటకు దేవస్థాన కార్యాలయం దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.ఎల్.ఇందిరాదత్తు ప్రతినిధి పి రామ్ ప్రసాద్ ఆధ్వర్యములో జగ్గయ్యపేట శ్రీ రంగనాయక స్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి సి జయప్రకాష్ బాబు పర్యవేక్షణలో శుక్రవారము టెండర్లు తెరువగా 4 ఐటమ్స్ కి మాత్రమే అనగా 1.నిత్య అన్నదానానికి లడ్డు ప్రసాదం వగైరాలుకు కిరాణా ఐటమ్స్(ప్రొవిజెన్స్) సరఫరాకి 2.శ్రీ స్వామి వారి అమ్మవార్ల నిత్య అలంకరణ పూలు-పూల దండలు సరఫరాకి 3. శేష వస్త్రాలు,/పట్టు దోవతులు వగైరాల సరఫరాకి 4.సానిటేషన్ ఐటమ్స్ సరఫరా చేయుటకు మాత్రమే టెండరు దారులు టెండర్లు దాఖలు చేసియున్నారు. మిగిలిన 7 టెండర్లులో పాల్గొనేందుకు ఎవరు ముందుకు రాకపోవడ కారణంగా సదరు 7 టెండర్లు వాయిదా వేసినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి శిరపరపు హేమలత దేవి తెలిపారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గాల్ బ్లాడర్‌లో రాళ్లతో ఇబ్బంది పడుతున్న రెండో తరగతి విద్యార్థిని రోమియా సిద్దికకు శస్త్ర చికిత్స నిమిత్తం రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని శ్రీ గౌతమ్ విద్యాసంస్థల యాజమాన్యం తరుపున పాఠశాల అధినేత ఎన్. సూర్యారావు శుక్రవారం అందజేశారు. శ్రీ గౌతమ్ విద్యాసంస్థల్లో చదువుతున్న ఈ బాలిక శస్త్ర చికిత్స విషయాన్ని తల్లిదండ్రులు ఈ విషయాన్ని సూర్యారావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయనతోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కొంతమంది విద్యార్థులు కలిసి ఈ మొత్తం ను బాలిక తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌతమ్ విద్యాసంస్థలు ప్రిన్సిపాల్ తులసి, శ్రీరామ్, మధులత, ఉమా, రేష్మ, సునీత, రమ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని మెరుగుపర్చాకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : మారుతున్న కాలనుగుణంగా విద్యార్థులు నూతన నైపుణ్యాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకు జనవిజ్ఞానవేదిక నిర్వహించే వేసవి శిక్షణ శిబి రాలు ఉపయోగ పడతాయని జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్. వి.రవీంద్ర తెలిపారు. శుక్రవారం తిరువూరులోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో భాగం గా స్పోకెన్ ఇంగ్లీష్,ఫన్నీ మ్యాథ్స్, ఇంద్రజాల ప్రదర్శన, సైన్స్ ప్రయోగాలు తదితర విషయాల్లో శిక్షణ ఇస్తామని జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి ఎల్. గంగాధర్ తెలిపారు. ఈ కార్రమంలో జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.హరి కష్ణ, సభ్యులు. ఎం.రాంప్రదీప్, కె.పాపారావు, ఎం.సుధాకర్, డి. సుదర్శన్, బి.సైదులు,జి. సురేందర్, ఏపి ఎన్. జిఓ నాయకులు ఎం.ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమలో సుజనా గారడీ చేష్టలు చెల్లవు : ఆకుల

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకర్గం ఎల్లలు తెలియని బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి మాటలు, గారడీ చేష్టలు పశ్చిమ నియోజకవర్గంలో చెల్లవని వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పశ్చిమ నియోజక ప్రజల్లో రాజకీయ చైతన్యం ఎక్కువనీ, సుజనా చౌదరి వంటి వలసవాదులకు ఇక్కడ స్థానం ఉండబోదని హెచ్చరించారు. 1967 నుండి ఇక్కడ పోటీచేసి గెలిచిన వాళ్లంతా స్థానికులేనని, వలస వచ్చిన వాళ్ళు లేరనీ ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ నియోజకవర్గంలో అభివద్ధి లేదనీ శ్వేత పత్రం విడుదల చేయాలి అంటున్న మీకు బహిరంగ చర్చకు రాగలరా అని సవాల్ విసిరారు. రాజ్యసభ సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన ఆయన కంచికచర్లకు, దాని దగ్గర ఉన్న పొన్నవరానికి ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఒక పేద ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన ఆసిఫ్‌ను ఓడించడానికి నరేంద్ర మోడీను నియోజకవర్గంలో రోడ్ షో చేయిస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

పోటాపోటీగా అభ్యర్థుల ప్రచారం

మంచి చేసేవారిని ఎన్నుకో...మొండితోక

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండి మంచి చేసేవారిని ఎన్నుకోవాలని నందిగామ వైసిపి అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శక్రవారం కంచికచర్ల ఇందిరా కాలనీలో ఆయన ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత పాలకులు ప్రజా సమస్యలు గాలికి ఒదిలి నాలుగు మండలాల్లో సామంతరాజుల కనుసన్నల్లో ఆ వర్గాల కోసమే పనిచేశారని ఆరోపించారు. వైసిపి 5 ఏళ్ల పాలనలో నందిగామలో వందలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి చూపించామన్నారు సంక్షేమ పథకాలు కూడా కులం, మతం, పార్టీ చూడకుండా అర్హతే ప్రామాణికంగా నేరుగా లబ్ధిదారులకే అందజేశామన్నారు.ఈ ఎన్నికల్లో విజ్ఞులైన ఓటర్లు అభివద్ధి, సంక్షేమ పాలన చేస్తున్న వైసిపి అభ్యర్థులకు ఓటు వేసి, జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి ని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేమా సురేష్, సర్పంచ్ వేల్పుల సునీత, నాయకులు కాలవ పెదబాబు, నంబూరు పెదబాబు పాల్గొన్నారు.

దేశం పార్టీని ఎప్పుడో మర్చిపోయారు

ప్రజాశక్తి - గంపలగూడెం: ఏపీ రాష్ట్ర ప్రజలు బాబుతో పాటు దేశం పార్టీని ఎప్పుడో మర్చిపోయారని, విజయవాడ వైసిపి పార్లమెంటరీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని) తెలిపారు. శుక్రవారం మండలంలోని ఉమ్మడి దేవరపల్లి,నెమలి, కొనిజర్ల, ఊటుకూరు దుందిరాలపాడు పెనుగొలను, రాజవరం గ్రామాలు పర్యటించి,తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా అగ్రమాల్లో నాని మాట్లాడుతూ, విజయవాడ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు వైసిపి గెలుచుకుం టుందన్నారు. గత ఐదేళ్లగా , పేద, మధ్యతరగతికి చెందిన ప్రతి ఒక్కరి మదిలో సీఎం జగన్ ఉన్నారన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు 650 హామీలు ఇచ్చి ఫెయిల్ అయిన వ్యక్తిగా, వివరించారు. అంతకంటే ఎక్కువ హామీలను అమలు చేసిన ఏకై సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పారు. రేపటి ఎన్నికల్లో 175కు 175 అసెంబ్లీ స్థానాలు 25కు 25 ఎంపీ స్థానాలను గెలుచుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరువూరు వైసీపీ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు మాట్లాడుతూ, విజయవాడ ఎంపీ, తిరువూరు అసెంబ్లీ స్థానం మంచి మెజార్టీతో గెలుస్తున్నట్లు చెప్పారు. వాస్తవాలపై నిలబడడం, చెప్పింది చేయడం, ఒక్క జగన్ కే సాధ్యమన్నారు. ప్రజలు వాస్తవాలను గమనించాలని స్వామి కోరారు. ముందుగా నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

4వ డివిజన్లో గద్దె అనురాధ ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే లబ్ధిదారులందరికి టిడ్కో ఇళ్ళను మంజూరు చేస్తామని కష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ పరిధిలోని శ్రీనివాస బ్యాంక్ కాలనీలోని పరిటాల ఓంకార్ కళ్యాణ మండపం ఏరియాలలో కష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ, గద్దె రాజేష్, గద్దె క్రాంతి కుమార్ లు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ లకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ టిడ్కో ఇళ్లు పూర్తి అయినా లబ్ధిదారులకు కేటాయించకుండా పేదలపై వైఎస్సార్సీపీ ప్రభుత్వం కక్ష తీర్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు, భాస్కర్, వడ్లపాటి గోపాలకష్ణ, కె.శ్రీనివాస్ బాబు, యలమంచిలి రాజా, యలమంచిలి పండు, సలిమిశెట్టి రాజామణి చలసాని రోజా, ఈశ్వర్ పేరేపి, కె. అంజనేయవాసు, బొర్రా రాజవర్ధన్ ఉన్నారు.

కూటమి అభ్యర్థి శ్రీరాం ప్రచారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ముక్త్యాల, కె.అగ్రహారం గ్రామంలో శుక్రవారం టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులతో, కార్యకర్తలతో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ కలిసి గ్రామంలో పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనతో విసిగిపోయిన ప్రజలు నారా చంద్రబాబు నాయుడు పాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చేసే టిడిపిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముల్లంగి రామకష్ణారెడ్డి, దొంతు చిన్న, కానూరి కిషోర్, సర్పంచ్ షేక్ అస్మతున్ ఉమ్మర్, పెనుమత్స విశ్వనాథ వర్మ, గుండ్ల కష్ణారావు, అన్నెపాగ ప్రఫుల్ల శ్రీకాంత్, షేక్ షౌకత్ అలీ, ఈమని కిషోర్, బాడిశ మురళీకృష్ణ, భరతం లక్ష్మీ, కంభాల రవి, పాతలోతు నాగేశ్వరరావు, దాది వెంకట నరసయ్య, మచ్చ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో జగ్గయ్యపేటలో టిడిపి అభ్యర్థి శ్రీరాం

కంచికచర్లలో జగన్మోహన్ రావు ప్రచారం

జగన్ పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టింది

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భ్రష్టు పట్టిందని జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి శ్రీ రామ్ రాజగోపాల్ అన్నారు. పట్టణంలోని రాజగోపాల్ స్వగృహంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి ఎస్సీ, ఎస్టీల అభివద్ధిని అడ్డుకున్నారన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఇసుక, మట్టి, బియ్యం, మద్యం, గంజాయి మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం హత్యలు, ఆత్మహత్యలకు ప్రేరేపించే నాయకులు ఎవరో అందరికి తెలుసా అని, అభివృద్ధి గతంలో ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉంది అనేది నియోజకవర్గ ప్రజలు ఆలోచించుకోవాలని, అభివద్ధి చేసేవారు కావాలా హత్యలు పురి గొలిపేవారు కావాలా ఆలోచించుకోవాలన్నారు. తాము అధికారంలోకి వస్తే టిడ్కో ఇండ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. జగ్గయ్యపేటకు కృష్ణా జలాలను తీసుకొచ్చి పట్టణంలోని అన్ని విధులకు తాగునీటిని అందజేస్తామన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం ప్రజలు అవినీతి చేసే వారు కావాలా అభివద్ధి, మంచి చేసే వారు కావాలో ఆలోచించుకొని తనకు నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పరిశీలనలో పలు నామినేషన్ల తిరస్కరణ

ప్రజాశక్తి - మైలవరం : 2024 ఎన్నికలకు సంబంధించి మైలవరం అసెంబ్లీ నియోజకవర్గానికి 24 మంది అభ్యర్థులు 39 నామినేషన్లు దాఖలు చేయగా సరైన పత్రాలు లేని కారణంగా 12 నామినేషన్లు తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ జాయింట్ అధికారి బి.సంపత్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురువారంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తికాగా శుక్రవారం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం మూడున్నర వరకు అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను అభ్యర్థుల సమక్షంలో పరిశీలించినట్లు తెలిపారు. వీటికి సంబంధించి పూర్తిగా వీడియో రికార్డింగ్ తీశామన్నారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన మీదట 24లో 12 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలు ఎన్నికల నియమాలకు లోబడి లేకపోవడంతో వాటిని తిరస్కరించామన్నారు. పోటీ నుండి వైదొలగాలనుకునే అభ్యర్థులు ఈ నెల 29 సాయంత్రం ఐదు గంటల లోపు తమ నామినేషన్ ఉపసంహరణకు అవకాశం ఉందన్నారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న కొన్ని కథనాలకు తమకు సంబంధం లేదన్నారు. కోరారు.

జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 9 నామినేషన్లు తిరస్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గానికి 23 మంది అభ్యర్థులు 33 నామినేషన్లు దాఖలు చేశారు. ఈ 33 నామినేషన్ లలో 14 మంది అభ్యర్థుల 24 నామినేషన్లు అంగీకరించినట్లు, మిగిలిన 9 నామినేషన్ వివిధ కారణాల వలన తిరస్కరించినట్లు జగ్గయ్యపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్ వెంకటేశ్వర్లు తెలిపారు. తిరస్కరించిన వారిలో శ్రీరామ్ శ్రీదేవి, సామినేని విమల, చింతమాల నవీన్ అంబేద్కర్, కరిసే మధు, శ్రీరామ్ రామ కృష్ణ, కట్ట బుజ్జిబాబు, అన్నెపాక రత్నం, దాసరి రవికుమార్, డి దుర్గాభవాని నామినేషన్లను తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

ఆరు నామినేషన్లు తిరస్కరణ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో శుక్రవారం ఆరు నామినేషన్లు తిరస్కరణ అయినట్లు నందిగామ రిటర్నింగ్ అధికారి ఎ. రవీంద్ర రావు తెలిపారు. నందిగామ ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం నందు శుక్రవారం సాధారణ ఎన్నికలు 2024 లో భాగంగా రిటర్నింగ్ ఆఫీసర్ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి నందిగామ ఏ రవీంద్రరావు నామినేషన్ పరిశీలన ప్రక్రియ జరిగినది. ఈ పరిశీలన ప్రక్రియలో భాగంగా మొత్తం 17 మంది నామినేషన్ దాఖలు చేసి ఉండగా దానిలో 11 నామినేషన్లు ఆమోదించడమైనది.6 నామినేషన్లను తిరస్కరించారు.

జెఇఇ మెయిన్స్‌లో వేదాంతు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

జెఈఈ పరీక్షా ఫలితాలలో అగ్రగామిగాఉన్న వేదాంతు సంస్థ అత్యుత్తమ ఫలితాలను సాధించినట్లు సంస్థ వ్యవస్థాపకులు ఆనంద్‌ప్రకాష్, వంశీకృష్ణ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. జెఈఈ అడ్వాన్స్ పరీక్షా ఫలితాలలో 1698 మంది విద్యార్థులు అర్హత సాధించారని తెలిపారు. తమ విద్యార్థులు 210 మంది 99 పర్సంటైల్ కంటే ఎక్కువ స్కోర్ చేశారని, 641 మంది 97 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారని తెలిపారు. తమ వద్ద శిక్షణ పొందిన విద్యార్థి సాజి31వ ర్యాంకుతో ఓవర్సీస్ టాపర్‌గా గుర్తింపు సాధించాడని తెలిపారు.ముగ్గురు వేదాంతవిద్యార్థులు టాప్ 500లో ఉన్నారని, టాప్ 1000 మందిలో ఆరుగురు వేదాంతు విద్యార్థులుఆలిండియా టాప్ ర్యాంకర్లుగా ఉన్నారని తెలిపారు. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులలో 100 పర్సంటైల్ సాధించిన వారిలో 27 మందివేదాంతు విద్యార్థులు ఉన్నారని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులకృషి వల్లనేమంచి మార్కులు సాధించినట్లు తెలిపారు.

వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మచిలీపట్నం ఆధ్వర్యంలో గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయం జగ్గయ్యపేట పౌర గ్రంథాలయాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో ఈ నెల 29 నుండి జూన్ 7వ తేదీ వరకు ఉదయం 8 గం నుండి 12 గం వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి ఎ.ప్రభ తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో వేద గణితం, స్పోకెన్ ఇంగ్లీష్, హ్యాండ్ రైటింగ్, తెలుగు వ్యాకరణం, చిత్రలేఖనం, క్రాఫ్ట్, యోగ మొదలగు విషయాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ఉపాధ్యాయులు తమ విధ్యర్థులను పంపగలరని ఈ అవకాశం వినియోగించుకోవలని కోరారు.

విమలాభాను ప్రచారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను అన్నారు. మండలంలోని ధర్మవరపుపాడు తండా రాంకో కోటర్స్ లో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభాను, వారి కుమార్తె పద్మ ప్రియాంక, సోదరి జయశ్రీ గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను చేసిన అభివృద్ధిని తెలియపరుస్తూ ఎన్నికలకు ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మరొకసారి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ఉదయభానుని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-గంపలగూడెం : మండలంలోని కనుమూరు గ్రామానికి చెందిన ఎస్.కె మదర్ టిడిపి నుండి వైసిపిలోకి చేరారు. శుక్రవారం తోటమాలలో మండల వైఎస్ఆర్సిపి కార్యాలయం ప్రారంభ నేపథ్యంలో ఈ చేరిక జరిగింది. ఈ మేరకు నల్లగట్ల స్వామి దాసు కండువా కప్పి ఆహ్వానించారు. చెరుకు నరసారెడ్డి, వజ్రాలు శ్రీనివాస్ రెడ్డి తదితరుల సమక్షంలో చేరారు.

ఓటు అడిగే అర్హత టిడిపికి లేదు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నందిగామ : పెద్దాపురం గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ,ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. కంకణాల విజయ, కోటేరు లక్ష్మి, ఆవుల మాధవి గుమ్మడికాయతో దిష్టి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలోఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను – ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుంది. నందిగామ నియోజకవర్గానికి రైతులకు సంక్షేమ పథకాలు వీర్లపాడు మండలం గతంలో కన్నా మేము అధికారం వచ్చిన తర్వాత అభివృద్ధి ఏమిటో చేసి చూపించామన్నారు. నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించామన్నారు. తనకు ఓటేస్తే మంచి చేస్తానని హామీ ఇచ్చారు. పూర్తిగా నమ్మితే ఓటేయండి అంటూ ఓటు అభ్యర్థించారు.

పట్టణంలో తంగిరాల సౌమ్య ప్రచారం

ప్రజాశక్తి నందిగామ : పట్టణం లోని 7వ వార్డులో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారం శుక్రవారం సాగుతోంది. టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ చంద్రబాబు అధికారంలోకి వస్తే అభివృద్ధి పక్కా అని చెబుతూ తంగిరాల సౌమ్య ముందుకు సాగుతున్నారు.నియోజకవర్గ కేంద్రమైన నందిగామ పట్టణంలో 7 వార్డులలో ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలకు చంద్రబాబు ద్రోహం

ప్రజాశక్తి - నందిగామ : చంద్రబాబు నాయుడు బిజెపితో పొత్తు పెట్టుకొని ముస్లిం మైనారిటీలకు ద్రోహం చేశారని వైయస్సార్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు షేక్ కరీముల్లా ఘాటైన విమర్శించారు.నియోజకవర్గంలోని పలు గ్రామాలలో స్థానిక వైయస్సార్సీపి మైనార్టీ నాయకులు, ముస్లిం సంఘాల నాయకులతో కలిసి వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు షేక్ కరీముల్లా పలు గ్రామాలు పర్యటించారు. శుక్రవారం నాడు పెద్దవరం రామన్నపేట గ్రామాలలో ముస్లింలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు కరీముల్లా మాట్లాడుతూ 2014నుండి 2019 వరకు ముస్లిం సామాజికవర్గానికి మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. చివరి సంవత్సర కాలంలో శాసన మండలి చైర్మెన్ తోపాటు వక్ఫ్ బోర్డు మంత్రి పదవి బీజేపీ తో సంబంధాలు తెగ దెంపులు చేసుకున్న తరువాత ముస్లిం మైనార్టీలకు పదవులు కట్టపెట్టారన్నారు. ముస్లిం సామాజిక వర్గాన్ని ప్రాధాన్యత ఇచ్చే పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాను గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలని వైసిపి మైనార్టీ నాయకులు షేక్ కరీముల్లా ముస్లిం మైనార్టీలకు పిలుపునిచ్చారు.

నారాయణలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రైతు పేట నారాయణ ఈ – టెక్నో స్కూల్ లో శుక్రవారం 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ అప్రాన్ ధరింప చేసి వారు 5వ తరగతి నుండి 6వ తరగతికి ప్రమోట్ అయినట్లుగా సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ పాఠశాల ప్రిన్సిపల్ కుమారస్వామి మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ వేడుకలు విద్యార్థులకు భవిష్యత్తులో వారు నిర్దేశించుకోవలసిన లక్ష్యాలను గుర్తు చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థులను సర్టిఫికెట్స్, పతకాలతో ఆర్.ఐ., పవన్ కుమార్, ప్రిన్సిపాల్ కుమారస్వామి చేతుల మీదుగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం.హరీష్, ఆర్ఐ, పవన్ కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ బార్ అసోసియేషన్ ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులైన నండ్రు బాబు విద్యాసాగర్, సెక్రటరీ అర్జున్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నికైంది. 2024–2025 సంవత్సరానికి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ చెరుకుమల్లి రామారావు, వైస్ ప్రెసిడెంట్ బలుసుపాటి సురేష్, సెక్రెటరీ శివరామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ గుడిశ సుమన్, ట్రెజరర్ షేక్ ఆజాద్, లేడీ రిప్రజెంట్ భేరేతుల త్రివేణి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ తుళ్లూరి విశ్వేశ్వరరావు, లైబ్రరీ శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులు సీనియర్ న్యాయవాదులు కన్నె కంటి జీవరత్నం, నండ్రు శ్రీరామమూర్తి, షేక్ కరీముల్లా , దర్శి అర్జున ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సీనియర్ జూనియర్ అడ్వకేట్స్ పాల్గొన్నారు.

కొలికపూడి పై గుర్రు వీడిన తాళ్లూరి గ్రూపు

ప్రజాశక్తి - గంపలగూడెం: ఇటీవల తిరువూరు పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు తాళ్లూరు రామారావును తిరువూరు నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు విభేదించిన విషయం తెలిసిందే. ఈ విషయం మాధ్యమాల్లో, పత్రికల్లో సైతం ముద్రించిన నేపథ్యంలో ఎన్డీఏ కూటమి స్పందించింది. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి గంపలగూడెం మండలంలో జరిగిన పర్యటనలో భాగంగా, ఈ ప్రాంత సీనియర్ నాయకులు చెరుకూరు రాజేశ్వరగృహంలో అభ్యర్థి కొలికపూడి– రామారావును సఖ్యత చేసి జతపరిచారు. దీనితో కొలికపూడిపై ఉన్న ఉన్న గుర్రువీడినట్లే అని భావిస్తున్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : సత్య దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మజ్జిగ వితరణ చేశారు. దాతలు మాట్లాడుతూ మండే ఎండల్లో బాటసారులకు మజ్జిగ వితరణ, కూలింగ్ వాటర్ వితరణ చాలా మంచి కార్యక్రమమని నిర్వాహకులను రామిరెడ్డి కోటి సూర్యం ను అభినందించారు. దాతలు పద్మజా ట్రైప్ ఇన్స్టిట్యూట్ అధినేత శర్మ ధర్మపత్ని ఉమాదేవి పుట్టిన సందర్భంగా మజ్జిగ వితరణ చేశారు. ప్రతిరోజు వాటర్ క్యాన్లు 20 నుంచి 30 క్యాన్లు ఇచ్చే దాత జగ్గయ్యపేట జ్యువలరీ నిర్వాహకులు దేవరశెట్టి నాగప్రసాద్ వారి సౌజన్యంతో ప్రతిరోజు కూలింగ్ వాటర్ వితరణ చేస్తున్నారు.

28న పద్మశాలీల ఆత్మీయ సదస్సు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఈ నెల 28వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు పట్టణంలోని ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్‌లో జరిగే జగ్గయ్యపేట నియోజకవర్గ పద్మశాలీల ఆత్మీయ సదస్సును జయప్రదం చేయాలని ఎన్టీఆర్ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, విజయవాడ పార్లమెంటరీ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని), ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ జింక విజయలక్ష్మి తదితర నాయకులు పాల్గొంటారని కావున జగ్గయ్యపేట నియోజకవర్గ పట్టణ మరియు వివిధ గ్రామాల నుంచి పద్మశాలి కుల బంధువులు, వైసిపి నాయకులు, సానుభూతిపరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

లోకేష్‌ను అభినందిస్తున్న దృశ్యం

లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడకు చెందిన నగరాల సామాజికవర్గ ప్రముఖులు పిళ్లా శ్రీనివాసరావు (పిసి), గుజ్జరి అమర్ బాబు (మాజీ ఎమ్మెల్యే మరుపిళ్ల చిట్టి మనవడు) యువనేత నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఉండవల్లి నివాసంలో ఎంపి అభ్యర్థి కేశినేని చిన్ని ఆధ్వర్యంలో యువనేత లోకేష్ పసుపుకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలహీనవర్గాలకు పుట్టినిల్లు లాంటిది, టిడిపి ద్వారానే బలహీనవర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని రాష్ట్ర స్థాయిలో రెండు పదవులు ఇచ్చుటకు హామీ ఇచ్చారు, శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీమహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానమును దేవాదాయశాఖ పరిధిలో నుంచి పూర్తిగా తొలగించేందుకు అంగీకరించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో నగరాలకు ప్రాముఖ్యత ఇస్తాన్ని హామీ ఇచ్చారు.

లోన్ సెక్షన్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

గృహరుణ కేంద్రం ప్రారంభం

విజయవాడ : గృహ రుణ కేంద్రాన్ని ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ నవీన్ చంద్ర శుక్రవారం ప్రారంభించారు. హోమ్‌లోన్ సెంటర్-1ని ప్రారంభించారు. ఆయన వెంట డిజిఎం మనీష్ కుమార్ సింగ్‌ఉన్నారు, ఈ సందర్భంగా తమ హెచ్‌ఎన్‌ఐ కస్టమర్లకు గృహ రుణ మంజూరు లేఖలను అందజేశారు. కొత్త కస్టమర్లను పరిచయం చేయడం ద్వారా తమకు వ్యాపారాన్ని అందించాలని వినియోగదారులను కోరారు.ఎస్‌బిఐ అన్ని శాఖలు హౌసింగ్ లోన్స్, టాపప్ మార్టేజ్ లోన్లు, ఎడ్యుకేషన్ లోన్లు, కారు లోన్లు మొదలైన వాటిని సోర్స్ చేస్తాయన్నారు. అవి కస్టమర్ అత్యంత సంతృప్తితో తమ హోమ్ లోన్ సెంటర్లో ప్రాసెస్ చేయబడతాయన్నారు. హెచ్‌సిఎల్ ఎజిఎం వివి జగదీష్ కుమార్ తమకు సేవలందించేందుకు అవకాశం కల్పించిన సిజిఎం, డిజిఎం, వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆటోనగర్‌లో వరుణ్ బజాజ్ సరికొత్త 3 వీలర్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బజాజ్ 3 వీలర్స్ వారి అధీకత డీలర్ వరుణ్ బజాజ్ సరి కొత్త షోరూం, వర్క్ షాప్ ఆటోనగర్‌లో శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. షోరూంని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎం.పురేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం అధినేత వరుణ్ మాట్లాడుతూ ఆటోనగర్ కస్టమర్లకు చేరువలో అధునిక హంగులతో బజాజ్ 3 వీలార్స్ షోరూం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. బజాజ్ 3 వీలర్ రంగంలో మొదటిసారిగా ఎలక్ట్రిక్ ఆటోను ఆవిష్కరించినట్లు తెలిపారు. కొత్త ఎలక్ట్రిక్ ఆటోలతో ఐ పి 67 రేటెడ్ అడ్వాన్స్డ్ లై ఆయన్ బ్యాటరీ, టూ స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్, అత్యంత సమర్థవంతమైన పర్మినెంట్ మాగ్నెట్ విక్రోనస్ మోటార్లను అమర్చినట్లు తెలిపారు. ఎక్సెల్ కార్గో ఇ - టెక్ 12.0 లలో 11.8 కె హెచ్ బ్యాటరీ వాహనాలు ఉన్నాయని అన్నారు. ఎక్సెల్ కార్గో వాహనం ధర రూ.3,65,419 నుండి రూ.4,49,601గా నిర్ణయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బజాజ్ ఆటో లిమిటెడ్ రీజనల్ మేనేజర్ ఆర్.కేశవ మూర్తి, రీజనల్ మేనేజర్ సేల్స్ ఆర్.కార్తికేయన్, రీజనల్ మేనేజర్ సర్వీస్ బి.చంద్ర శేఖర్, వరుణ్ బజాజ్ డైరెక్టర్ పి.సత్య నారాయణ పాల్గొన్నారు.

శాంసంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ కార్యక్రమం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్ సరికొత్తగా ఇన్నోవేషన్ క్యాంపస్ పేరుతో నైపుణ్య కార్యక్రమాలను ప్రారంభించినట్లు సంస్థ రీజనల్ ప్రతినిధి కె.రామ్మోహన్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని షోరూమ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సంస్థ టెక్ డొమైన్‌లో యువతకు నైపుణ్యాలనుపెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యంగా యువతలో సృజనాత్మకతను పెంపొందించి కొత్త కొత్త ఆలోచలనను తీసుకువచ్చే దిశగా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలపిఆరు. 18 నుండి 25 సంవత్సరాల వయసు గల విద్యార్థులకు నైపుణ్యతను పెంపొందించే దిశగా వివిధ భాగాలుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

పోలీసుల కవాతు

ప్రజాశక్తి - విజయవాడ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ నిమిత్తం ప్రజలకు మేమున్నామనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి. రామకష్ణ ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ముఖ్య ప్రదేశాలలో శుక్రవారం పోలీసు కవాతు నిర్వహించారు. డిసిపిలు అధిరాజ్ సింగ్ రాణా, కె.శ్రీనివాస రావు, టి హరికష్ణ పర్యవేక్షణలో పశ్చిమ డివిజన్ ఎసిపి మురళికష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ పరిదిలోని పశ్చిమ ఇబ్రహీంపట్నం, కొత్తూరు గ్రామాల్లో ఈ కవాతు నిర్వహించారు. సెంట్రల్ డివిజన్ ఎసిపి భాస్కర రావు ఆధ్వర్యంలో పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని రామవరప్పుడు ప్రాంతంలో ఆయా డివిజన్ల ఇన్స్పెక్టర్లు, సుమారు 200 మంది సివిల్, ఏ.ఆర్. పారామిలటరీ బలగాలు, ఎపిఎస్‌పి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకొనేందుకు నిర్భయంగా, భయపక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసు వారు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని అన్నారు. నిర్భయంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

రూ.1200 కోట్ల టర్నోవర్‌తో కృష్ణా మిల్క్ యూనియన్

చైర్మన్ చలసాని ఆంజనేయులు వెల్లడి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కృష్ణా మిల్క్ యూనియన్ 2023 - 2024లో రూ.1200 కోట్లు టర్నోవర్ మైలురాయి సాధించిందని కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు చెప్పారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాల సేకరణలో గత సంవత్సరంతో పోలిస్తే 8 శాతం వృద్ధి సాధించడం జరిగిందని తెలిపారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.50 కోట్లు బోనస్‌ను మూడు విడతలుగా పాడి రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా వివిధ పాడి రైతు మరియు పశు సంక్షేమ కార్యక్రమం నిమిత్తము గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.15 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. క్షీర బంధు పథకం ద్వారా పాడి రైతు ఏ కారణం చేత మరణించినా వారి కుటుంబానికి రూ.50 వేలు ఆసరా అందిస్తూ ఇప్పటివరకు సుమారు 1,600 మంది కుటుంబాలకు అందించినట్లు వివరించారు. 2024 -25 ఆర్థిక సంవత్సరానికి రూ.1350 కోట్లు టర్నోవర్ లక్ష్యంగా సమితి కృషి చేస్తుందని తెలిపారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కృష్ణా జిల్లా, పెదపారపూడి మండలం, వెంట్రప్రగడ గ్రామానికి చెందిన కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతు కొల్లిపల్లి తిరుమలరావు కుమార్తె కొల్లిపల్లి రిషిత 470 మార్కులుకు గానూ 466 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవడాన్ని అభినందించారు. కష్ణా మిల్క్ యూనియన్ వారు ఇచ్చు ప్రతిభ పురస్కారం కింద రూ.25 వేల చెక్కును, వెంట్రప్రగడ సంఘం తరుపున సంఘ అధ్యక్షులు మరియు పాలకవర్గ సభ్యులు చలసాని చక్రపాణి రూ.10 వేలు చెక్కును రిషితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, బోర్డు డైరెక్టర్స్, సమితి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినికి చెక్కును అందజేస్తున్న కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు

డోనార్ సెల్ నూతన భవనం ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి నిర్మించిన డోనార్ నూతన భవనాన్ని దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. కమిషనర్ సత్యనారాయణ ఆలయానికి విచ్చేయగా ఆలయ ఈవో కె.ఎస్. రామరావు స్వాగతం పలికారు. అనంతరం కొండపైన నూతనంగా నిర్మించిన డోనార్ సెల్ భవనాన్ని ఆలయ స్థానాచార్యులు మరియు వైదిక సిబ్బందిచే పూజలు నిర్వహించి అమ్మవారికి పూజలు నిర్వహించి కమిషనర్ చేతుల మీదుగా ప్రారంభం చేశారు. అనంతరం ఆలయ ఈఈ మరియు పలువురు దాతలు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ స్వర్ణ తాపడం పనులకు విరాళాలు అందజేశారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం గోపురం (ప్రస్తుతం బంగారం)తో పాటు మిగిలిన ఆలయం పూర్తిగా కనకం (బంగారం)తో స్వర్ణతాపడం చేసేందుకు దాతలు దేవస్థానానికి విరాళాలు అందజేయవచ్చని ఈవో ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత సంగా నరసింహరావు, వేద పండితులు, ఆలయ డిఈ, ఏఈవో రమేష్, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విజయవాడకు చెందిన కడియాల వంశీకష్ణ డోనార్ సెల్ ద్వారా రూ.10 లక్షల విరాళం అందజేయగా ఆలయ అధికారులు మంగళ వాయిద్యముల నడుమ స్వాగతం పలికి దర్శనం కల్పించి, వేదాశీర్వచనం కల్పించారు.

భవనాన్ని ప్రారంభిస్తున్న దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, ఇఓ

బంగారు తాపడం పనులకు మొదటగా విరాళం చెక్కును అందజేస్తున్న దృశ్యం

మొదటి విరాళం అందజేసిన ఆలయ ఈఈ కోటేశ్వరరావు

దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శుక్రవారం డోనార్ సెల్ ప్రారంభం అయిన సందర్భంగా శ్రీ అమ్మవారి ఆలయం స్వర్ణ తాపడం పనుల నిమిత్తం ఆలయ ఈఈ కోటేశ్వరరావు మొదటి విరాళంగా రూ.1,01,116లను, వారి బంధువులు మొర్ల వెంకట శివరామకష్ణ రూ.1,01,116ల చెక్కులను (ఈఈ ద్వారా) దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ మరియు ఆలయ ఈవో కె.ఎస్. రామరావు చేతుల మీదుగా దేవస్థానానికి అందజేశారు.

'ఆసిఫ్ గెలుపునకు సహకరించాలి'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ముస్లింల మధ్య చిచ్చు పెట్టడం కోసం టిడిపి, జనసేన నాయకులు బిజెపికి అమ్ముడుపోయి అన్నదమ్ముల్లా కలిసి ఉండే వారి మధ్య తగాదాలు పెడుతున్నారని ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ హాసన్ బాషి, విజయవాడ కాపునాడు సంఘం పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు కర్రి గౌరీ అన్నారు. శుక్రవారం పంజా సెంటర్‌లోని బాషి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మైనార్టీ సోదరుల మధ్య తగాదాలు పెట్టడం కోసమే కొంతమంది ముస్లిం సోదరుల చేత నామినేషన్ వేయించారని చెప్పారు. వైసిపి పశ్చిమ అభ్యర్థి ఆసిఫ్‌ను మనమందరం గెలిపించాలని అన్నారు. నామినేషన్ వేసిన ముస్లిం సోదరులు వెంటనే నామినేషన్లు ఉపసంహరించుకోవాలని బాషి ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ మున్వర్ భాష, షేక్ పాపా సాహెబ్, ఆర్. గోవింద రాజు, షేక్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న షేక్‌హాసన్ బాషి

అమెజాన్ ఫ్యాషన్ స్ప్రింగ్స్ సమ్మర్ కలెక్షన్స్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వేసవి సందర్భంగా అమెజాన్ ఫ్యాషన్స్ ఆధ్వర్యంలో స్ప్రింగ్ సమ్మర్ 24 కలెక్షన్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లుసంస్థ హెడ్ కె.ఎస్.ఆర్. రావు తెలిపారు. నగరంలోని ఓహోటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. అమెజాన్ ష్యాషన్స్ స్టోర్‌లో అన్ని రకాలైన వస్తువులు లభ్యమవుతాయని తెలిపారు. సౌందర్య బ్రాండ్స్, వాచీలు, దస్తులు, ఫ్యాషన్ బ్రాండ్స్,. వంటివిఎన్నో రకాలైన ఉత్పత్తులు ఒకేచోట నుండి లభ్యమవుతాయని తెలిపారు. నగరంలోని అమెజాన్‌ఫ్యాషన్స్ స్టోర్ నందు సంప్రదించవచ్చని తెలిపారు.

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ అమ్మవారి ఆలయానికి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాధ్ దంపతుల వారు శుక్రవారం విచ్చేశారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఈఈ కోటేశ్వరరావు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

కేశినేని చిన్నిపై గౌస్ మొహిద్దీన్ ఫిర్యాదు

ప్రజాశక్తి - భవానీపురం : ఎన్నికల ప్రచారంలో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్న విజయవాడ పార్లమెంటు టిడిపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) మొన్న పశ్చిమ నియోజకవర్గం భవానీపురంలో తన సోదరి శ్రీదేవితో ఎన్నికల ప్రచారం చేయిస్తున్న సందర్భంలో ఆమె స్థానిక ముస్లిం మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ 'మీకు అల్లా ఎంతో టిడిపి అంత అని అంటూ, అల్లాతో సమానంగా టిడిపిని చూడాలి' అని అల్లాను కించపర్చారని ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దిన్ శుక్రవారం భవానీపురం పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ వ్యక్తి గానీ, సంస్థ గానీ, పార్టీ గానీ అల్లాకు సమానం కాలేరని అన్నారు. దీనిపై శ్రీదేవి పైన, టిడిపి అభ్యర్థి కేశినేని చిన్ని పైన ఎన్నికల నియమావళి పూర్తి ఉల్లంఘన క్రింద తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, అందుకు తగిన ఆధారాల వీడియోలు పోలీసులకు అందించినట్లు చెప్పారు. గౌస్ మొహిద్దిన్‌తో పాటు లీగల్ టీం సభ్యులు సత్యన్నారాయణ రెడ్డి, షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి - గంపలగూడెం: మండల వ్యాప్తంగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు స్థానిక ఆ పనుల ప్రాజెక్ట్ (ఏపీఓ)అధికారి వేల్పుల వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన గంపలగూడెం పరిధిలో కొనసాగుతున్న అమత్ సర్వర్, (నీటి కుంటలు), మినీ నీటి కుంటలు, ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా, సదరు ఉద్యోగులకు, కూలీలకు సూచనలు చేశారు. మండల వ్యాప్తంగా 7,500 మంది కూలీలు పాల్గొన్నట్లు వెంకటేశ్వర వివరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకె...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.